APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

విలేకరులు కావలెను
స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు
కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు మండల రిపోర్టర్స్ కావలెను.
స్ఫూర్తి పత్రిక Voice of Truth
గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.
ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.
ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక :68 | పేజీలు : 04 వెల రూ. 2/- | బుధవారం 07-05-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 68 | PAGES : 04 PRICE : 2 | WEDNESDAY, 07 MAY 2026

Kurnool Edition | Covering Andhra Pradesh & Telangana |

## పశ్చిమాసియాలో డ్రోన్ల దాడి.. ముగ్గురు భారతీయులకు గాయాలు

- యూఏఈలోని ఫుజైరా చమురు శుద్ధి కేంద్రంపై ఇరాన్ జరిపిన డ్రోన్ దాడిలో ముగ్గురు భారతీయ పౌరులు గాయపడటంపై భారత కేంద్ర విదేశాంగ శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.



యూఏఈలోని ఫుజైరా చమురు శుద్ధి కేంద్రంపై ఇరాన్ జరిపిన డ్రోన్ దాడిలో మిగతా 2లో

## చైనా బాణాసంచా ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం: 21 మంది మృతి

- బాణసంచా ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం చోటు చేసుకొని 21 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు.



బాణసంచా ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం చోటు చేసుకొని 21 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ షాకింగ్ సంఘటన చైనాలోని హునాన్ ప్రావిన్స్‌లో ఉన్న బాణసంచా మిగతా 2లో

## దురుసుగా ప్రవర్తిస్తే మళ్లీ దాడులు చేస్తాం

- ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక
- కొత్త ప్రతిపాదనను నిశితంగా పరిశీలిస్తున్నాం
- ఇది అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని అనుకోవడం లేదు



వాషింగ్టన్: పశ్చిమాసియాలో తాత్కాలికంగా నిలిచిపోయిన యుద్ధాన్ని పూర్తిగా ముగించేందుకు ఇరాన్ నుంచి వచ్చిన తాజా ప్రతిపాదనను సమీక్షిస్తున్నానని అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## బెంగాల్ ప్రజల తీర్పుపై దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు



- మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలుపొందడంతో విజయవాడలో ఆ పార్టీ నేతలు విజయోత్సవర్యాలీ నిర్వహించారు.
- బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో భవానీపురంలోని సుజనా చౌదరి కార్యాలయం నుంచి ఈ ర్యాలీని ప్రారంభించారు.
- ప్రజలు బీజేపీపై ఉన్న నమ్మకంతో మూడు రాష్ట్రాల్లో పట్టం కట్టారని అన్నారు.

మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలుపొందడంతో విజయవాడలో ఆ పార్టీ నేతలు విజయోత్సవర్యాలీ నిర్వహించారు. బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో భవానీపురంలోని సుజనా చౌదరి కార్యాలయం నుంచి ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. మిగతా 2లో

## విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రం గెజిట్..

# చిరకాల స్వప్నం నెరవేరింది

**ఏపీ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది: సీఎం చంద్రబాబు**

**విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌పై గెజిట్ విడుదల**

**ఇకపై 24 గంటల్లోనే వాహన రిజిస్ట్రేషన్..**

**ప్రధాని మోదీ, రైల్వే మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి**

- 2026 జూన్ 1 నుంచి అధికారికంగా జోన్ కార్యకలాపాలు ప్రారంభం
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇది దోహదపడుతుందని ఆశాభావం
- వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ 24 గంటల్లో పూర్తి చేసేలా కీలక నిర్ణయం
- ప్రభుత్వ సేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై సలహా మండలి ఏర్పాటు
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవాలని ఆదేశం
- అత్యవసర సేవలు మినహా అన్నీ ఆన్‌లైన్‌లోనే అందించాలని స్పష్టీకరణ
- విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ గెజిట్‌ను విడుదల చేయడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు.
- ఈ రైల్వే జోన్ ఏర్పాటు ద్వారా ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని తెలిపారు.
- మంగళవారం విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వ గెజిట్ విడుదల చేసింది.
- ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. ఏపీ విజ్ఞప్తిని మన్నించి చరిత్రాత్మక గెజిట్‌ను విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.




విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ గెజిట్‌ను విడుదల చేయడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ రైల్వే జోన్ ఏర్పాటు ద్వారా ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని తెలిపారు. మంగళవారం విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వ గెజిట్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. ఏపీ విజ్ఞప్తిని మిగతా 2లో

## 'కట్టుకథలతో నాపై అట్రాసిటీ కేసు పెట్టారు'



- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తనపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారని.. హైకోర్టు ఆదేశాలతో చిలకలూరిపేట పోలీస్ స్టేషన్ వచ్చానని మాజీ మంత్రి విడదల రజిని అన్నారు.
- అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్యులు, కార్యకర్తల మీద అక్రమ కేసులు నమోదు చేశారని మండిపడ్డారు.
- రాష్ట్రంలో హత్యలు, హత్యాయత్నాలు జరుగుతున్నాయని.. 70కి పైగా జర్నలిస్ట్‌లపై కేసులు పెట్టారని ధ్వజమెత్తారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తనపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారని.. హైకోర్టు ఆదేశాలతో చిలకలూరిపేట పోలీస్ స్టేషన్ వచ్చానని మిగతా 2లో

## అమరావతిలో 'ఇంద్రభవనం' - చంద్రబాబు భారీ అవినీతి


**అంతులేని దోపిడీ జరుగుతోంది: మేరుగు నాగార్జున**

- అమరావతిలో చంద్రబాబు 'ఇంద్రభవనం'
- గజం రూ.7,500కే కొని, రూ.50 కోట్లు అని ప్రజలను మోసం చేస్తున్న వైనం
- చంద్రబాబు తీరుపై ధ్వజమెత్తిన మాజీ మంత్రి మేరుగు నాగార్జున
- రాజధానిలో పేదలకు ఇళ్లిస్తే డెమొగ్రాఫిక్ ఇంబేలన్సా?



ల్యాండ్ పూలింగ్‌లో అవినీతి జరిగిందని మాజీ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. అమరావతిలో పేదలు ఉండకూడదని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. రాజధానిలో మిగతా 2లో

## అన్ని సమస్యలను చర్చలు, దౌత్య మార్గాల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలి



**యూఏఈపై దాడులను సహించం.. ప్రధాని మోడీతీవ్ర ఆగ్రహం!**

**ఇకపై బెంగాల్ భయపడాల్సిన అవసరం లేదు**

మధ్యప్రాచ్యంలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. అగ్రరాజ్యం అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఇప్పుడు పొరుగు దేశాలకు పాకుతున్నాయి. తాజాగా యూఏఈలోని కీలకమైన ఫుజైరా పెట్రోలియం ఇండస్ట్రీస్ జోన్‌పై మిగతా 2లో

## హెల్మెట్ ధరిద్దాం.. ప్రాణాలు కాపాడుకుందాం

**హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణకు కవచం**

- బైక్ ర్యాలీలో పాల్గొన్న హోం మంత్రి వంగలపూడి అనిత
- రోడ్డు ప్రమాదాలతో చాలా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు.
- రోడ్డు ప్రమాదాలపై ముందు జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యమని పేర్కొన్నారు.



రోడ్డు ప్రమాదాలతో చాలా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. రోడ్డు ప్రమాదాలపై ముందు జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించేలాగా అవగాహన మిగతా 2లో

## పాలన నచ్చితే ప్రజలే గెలిపిస్తారు!



- విజయ్‌ను మనసారా అభినందిస్తున్నా : పవన్‌కల్యాణ్
- పాలన నచ్చితే ప్రజలు మళ్లీ గెలిపిస్తారని, లేకుంటే నిర్దాక్షిణ్యంగా ఓడిస్తారనేందుకు తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే ఉదాహరణ అని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు.
- నాలుగు రాష్ట్రాలు, ఒక యూటీ ఎన్నికల్లో గెలుపొందిన వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మిగతా 2లో

## విద్యలో బాలికల ప్రతిభ

# రాష్ట్ర అభివృద్ధికి కీలకం

**ఏపీ పాలిసెట్ ఫలితాలు విడుదల**

**రికార్డు స్థాయిలో విద్యార్థుల హాజరు..**

**91.37శాతం ఉత్తీర్ణత..**

- ముందంజలో బాలికలు..
- ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి.
- ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఈ ఫలితాలను ప్రకటించారు.
- ఈసారి పరీక్షల్లో రికార్డు స్థాయిలో విద్యార్థులు పాల్గొనగా, మొత్తం ఉత్తీర్ణత శాతం 91.37 శాతంగా నమోదైంది.
- పరీక్ష రాసిన వారిలో 1,48,950 మంది విద్యార్థులు అర్హత సాధించడం విశేషం.
- ఈ ఫలితాలు రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యకు ఉన్న ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు.
- ఈసారి మొత్తం 91.37శాతం ఉత్తీర్ణతగా నమోదైంది. గత సంవత్సరాలతో పోలిస్తే ఇది మంచి ఫలితంగా అధికారులు భావిస్తున్నారు.
- గిరిజన ప్రాంతాల విద్యార్థులు కూడా ఈసారి అద్భుతమైన ప్రతిభ కనబరిచారు.



అల్లూరి సీతారామ రాజు జిల్లా -- 99.11శాతం ఉత్తీర్ణతతో అగ్రస్థానం, పోలవరం జిల్లా 95.46శాతం ఉత్తీర్ణత, పార్వతీపురం మన్యం జిల్లా 93.45శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలు మంగళవారం విడుదల య్యాయి. ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఈ ఫలితాలను ప్రకటించారు. ఈసారి పరీక్షల్లో రికార్డు స్థాయిలో విద్యార్థులు పాల్గొనగా, మిగతా 2లో

## ప్లేస్ మీరు చెప్పినా ... నన్ను చెప్పమన్నా.. కూటమి అభివృద్ధిపై చర్చకు రెడీ



- మీటరు రోడ్డు కూడా వేయలేని అసమర్థులు
- వైసీపీ నేతలపై మంత్రి సవిత విసుర్లు
- ఉన్న పరిశ్రమలనే రాష్ట్రం నుంచి తరిమేశారు...
- రోడ్డేసిన తరవాతే బూచేపల్లికి వచ్చా...
- పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ ఏర్పాటుపై మంత్రి సవిత హర్షం

'రహదారులు లేని గ్రామాలకు రోడ్లు వేస్తున్నాం... రహదారులే అభివృద్ధికి రాచమార్గాలు.. బూచేపల్లికి రోడ్డు వేసిన తరవాతే వస్తానని చెప్పాను...ఈరోజు చేసి చూపించాను... మిగతా 2లో

## పశ్చిమాసియాలో డ్రోన్ల దాడి.. ముగ్గురు భారతీయులకు గాయాలు

ముగ్గురు భారతీయ పౌరులు గాయపడటంపై భారత కేంద్ర విదేశాంగ శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.అమాయక పౌరులను, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని వీజూా స్పష్టం చేసింది. ఇటువంటి హింసాత్మక దాడులను తక్షణమే నిలిపివేయాలని ఇరాన్‌ను డిమాండ్ చేసింది. పశ్చిమాసియాలో శాంతిని పునరుద్ధరించడానికి చర్చలు మరియు దౌత్య మార్గాలే సరైనవని, భారత్ ఎల్లప్పుడూ శాంతి వైపు ఉంటుందని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జయస్వాల్ పేర్కొన్నారు.ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేరుగా స్పందించారు. యూఏఈపై జరిగిన దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రపంచ ఇంధన అవసరాలకు హార్మూజ్ జలసంధి అత్యంత కీలకమని, అక్కడ సురక్షితమైన నౌకాయానం జరగడం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అవసరమని ఆయన పేర్కొన్నారు. పశ్చిమాసియాలో సమస్యల పరిష్కారానికి, ఉద్రిక్తతలు తగ్గించడానికి భారత్ తన వంతు సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని ప్రధాని హామీ ఇచ్చారు.హార్మూజ్ జలసంధిలో పెరుగుతున్న ఉద్రిక్తతలపై అగ్రరాజ్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. యూకే, ఫ్రాన్స్, జర్మనీ, సౌదీ అరేబియా దేశాలు ఇరాన్‌తో చర్చలు జరపాలని అమెరికాను కోరాయి.

## చైనా బాణాసంచా ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం: 21 మంది మృతి

తయారీ కేంద్రంలో సంభవించింది.ఒక్కసారిగా భారీ పేలుడు జరిగి ఈ ఘోర విషాదాన్ని నింపింది. లియుయాంగ్ నగరంలోని గువాండు టౌన్‌షిప్‌లో ఉన్న 'లియుయాంగ్ హువాషెంగ్ ఫైర్‌వర్క్స్ మాన్యుఫ్యాక్చరింగ్' ప్లాంట్‌లో సోమవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ భీకర పేలుడు ధాటికి ఇప్పటి వరకు 21 మంది మరణించగా, మరో 61 మంది తీవ్రంగా గాయపడినట్లు చైనా అధికారిక మీడియా వెల్లడించింది. ఘటన జరిగిన వెంటనే అగ్నిమాపక దళాలు, అత్యవసర సహాయక బృందాలు రంగంలోకి దిగి మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించాయి.ఈ ప్రమాద తీవ్రతను గమనించిన చైనా ప్రభుత్వం తక్షణమే సహాయక చర్యలను ముమ్మరం చేసింది. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు. పేలుడు సంభవించిన ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్న రెస్క్యూ టీమ్స్, శిథిలాల కింద ఎవరైనా చిక్కుకున్నారా అనే కోణంలో గాలింపు చర్యలు చేపట్టాయి. బాణసంచా తయారీలో భద్రతా ప్రమాణాల లోపం వల్ల ఈ ప్రమాదం జరిగిందా లేదా అన్న కోణంలో అధికారులు విచారణకు ఆదేశించారు. ఈ విషాద ఘటనతో స్థానికంగా తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి

## దురుసుగా ప్రవర్తిస్తే మళ్లీ దాడులు చేస్తాం

డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఒకవేళ ఇరాన్ గనక దురుసుగా ప్రవర్తిస్తే ఆ దేశంపై దాడులు మళ్లీ ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఆయన శనివారం ఫ్లోరిడాలోని పామ్ బీచ్ నుంచి మియామీ వెళ్తూ విలేకరులతో మాట్లాడారు. ఇరాన్‌తో శాంతి ఒప్పందం విషయంలో స్పష్టత ఇవ్వలేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇరాన్ తప్పుగా ప్రవర్తిస్తే, ఏదైనా చెడు చేస్తే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందన్నారు. ఇరాన్ పంపిన కొత్త ప్రతిపాదనను నిశితంగా పరిశీలిస్తున్నానని, దానిపై మళ్లీ మీడియాతో మాట్లాడతానని తెలిపారు. ఈ కొత్త ఆఫర్ కూడా తనకు అంతగా నచ్చలేదని పరోక్షంగా సంకేతాలిచ్చారు. తర్వాత ట్రంప్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. గత 47 ఏళ్లుగా మానవాళిపై పాల్పడిన అకృత్యాలకు ఇరాన్ ఇంకా మూల్యం చెల్లించలేదని ఆక్షేపించారు. ఈ నేపథ్యంలో ఇరాన్ నూతన ప్రతిపాదన అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని తాను భావించడం లేదన్నారు. ఇరాన్‌కు పెద్ద శిక్ష పడాల్సి ఉందని తేల్చిచెప్పారు. అయితే, పశ్చిమాసియాలో శాంతి సాధన విషయంలో ఇరాన్ కొత్త ప్రతిపాదన ఏమిటన్నది ఆయన బయటపెట్టలేదు. ఈ ప్రపోజల్‌ను ఇరాన్ గురువారం అమెరికాకు పంపించినట్లు తెలిసింది. గతంలో ఇరాన్ చేసిన ప్రతిపాదనను ట్రంప్ తిరస్కరించి విషయం విదితమే. దానిపై తాను సంతృప్తిగా లేనని ఆయన తేల్చిచెప్పారు. నూతన ప్రతిపాదన పట్ల ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ ప్రతిస్పందించింది. చర్చల ద్వారా పరిష్కారాన్ని కోరుకుంటారా? లేక యుద్ధానికి తిరిగి వెళ్తారా? అనేది అమెరికా ఇష్టమని తేల్చిచెప్పింది.

## 'కట్టుకథలతో నాపై అట్రాసిటీ కేసు పెట్టారు'

మాజీ మంత్రి విడదల రజిని అన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్యులు, కార్యకర్తల మీద అక్రమ కేసులు నమోదు చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో హత్యలు, హత్యాయత్నాలు జరుగుతున్నాయని.. 70కి పైగా జర్నలిస్ట్‌లపై కేసులు పెట్టారని ధ్వజమెత్తారు."మాజీ ఎమ్మెల్యేలు ఎంపీలు, ఐఏఎస్‌లను కూడా రెడ్‌బుక్ వదల్లేదు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపైనే పోలీసులు దృష్టి పెట్టారు. అందుకే పోలీస్ శాఖ ర్యాంక్ పడిపోయింది. కూటమి ప్రభుత్వం ఫెయిల్ అయింది. విద్యుత్ ఛార్జీలు తగ్గించామంటూ నిరసన ర్యాలీ చేస్తే నాపై కేసు పెట్టారు. కట్టుకథలు అల్లీ మాపై అక్రమ కేసులు పెడుతున్నారు. గుడికి వెళ్లి వస్తుంటే నా మీద దాడి చేసి.. కేసు కట్టారు.ప్రతిపక్ష గొంతు వినపడకూడదని కుట్రపన్ని అక్రమ కేసులు పెడుతున్నారు. మీ అక్రమ కేసులకు మేం భయపడం. మీరు హామీలను నెరవేర్చకుంటే ఆందోళన చేస్తాం. నేను ఎందుకు భయపడాలి?. మీరు నాటిన విష విత్తనం వృక్షమైతే ఎలాంటి పరిస్థితులుంటాయో ఆలోచించుకోండి" అంటూ విడదల రజిని వ్యాఖ్యానించారు.

## రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద అరిగోస పడుతున్నా స్పందించరా?

వడ్ల కొనుగోలు కోసం పడిగాపులు కాస్తున్నామని రైతులు వాపోయారు. తాలు, తరుగు పేరుతో బస్తాకు నాలుగైదు కేజీలు దోచుకుంటున్నారని తెలిపారు. అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.రైతులు చస్తున్నా ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయరా? కొనుగోలు కేంద్రాల వద్ద అరిగోస పడుతున్నా స్పందించరా? అని ప్రశ్నించారు. ప్రతి గింజను కేంద్రమే పైసలిస్తుంటే కొనడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ఇబ్బందేమిటో తెలపాలని అన్నారు. వడ్లు కొన్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కమిషన్ కూడా కేంద్రం నిధులు ఇస్తుంది అన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలకు వెళితే మంత్రులను రైతులు కొట్టేటట్లు ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతికి పంట వచ్చేదాకా ఒక టెన్షన్.. చేతికొచ్చాక అమ్ముకోవడానికి పడిగాపులు కాసే పరిస్థితి ఏర్పడింది అన్నారు. 90 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు వస్తే.. ఇప్పటిదాకా 15 లక్షల మెట్రిక్ టన్నులే కొనుగోలు చేశారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద టోకెన్లు ఇవ్వడానికి కూడా కమీషన్లు దండుకుంటున్న దుర్మార్గుల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పాలన నచ్చితే ప్రజలే గెలిపిస్తారు!

పాలన నచ్చితే ప్రజలు మళ్లీ గెలిపిస్తారని, లేకుంటే నిర్దాక్షిణ్యంగా ఓడిస్తారనేందుకు తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే ఉదాహరణ అని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. నాలుగు రాష్ట్రాలు, ఒక యూటీ ఎన్నికల్లో గెలుపొందిన వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. "తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ ప్రజలు మార్పును బలంగా కోరుకున్నారు. అస్సాం, పుదుచ్చేరిలో బీజేపీ తమ ప్రాభవాన్ని నిలబెట్టుకుని, పశ్చిమ బెంగాల్‌లో ప్రజల మనసును గెలుచుకుంది. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే బెంగాల్ సురక్షితంగా, సుభిక్షంగా ఉంటుందన్న గట్టి విశ్వాసంతో ఆ రాష్ట్ర ప్రజలు బీజేపీకి పట్టం కట్టారు' అని పవన్ పేర్కొన్నారు. పుదుచ్చేరిలో ఎన్ఆర్ కాంగ్రెస్ నేత, సీఎం రంగసామికి శుభాకాంక్షలు చెప్పారు. తమిళనాడు, కేరళ ప్రజలు మార్పును కోరుకున్నారని పవన్ అన్నారు. పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే చక్కటి విజయం సాధించిన విజయ్‌ను, కేరళలో గెలిచిన యూడీఎఫ్ కూటమి నాయకులను అభినందించారు.టీవీకే ను స్థాపించిన అనతికాలంలోనే తమిళనాడులో భారీ విజయాన్ని సాధించిన విజయ్ కు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. సోమవారం పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలుడిన సందర్భంగా ఆయన స్పందించారు.తమిళనాడులో సింహభాగం ప్రజలు విజయ్‌వైపు మొగ్గుచూపారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, అన్నాడీఎంకే కూటమి పోరాటం కూడా బలమైనదేనని స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో కాషాయం జెండాను ఎగుర వేసేందుకు గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా చేసిన కృషి సత్ఫలితాలిచ్చిందని అన్నారు. ఏపీ మంత్రి నారా లోకేశ్ టీవీకే అధినేత విజయ్‌కు అభినందనలు తెలిపారు.

## ప్లేస్ మీరు చెప్పినా ... నన్ను చెప్పమన్నా..

గత పాలకులు మీటరు రోడ్డు కూడా వేయలేదు... కూటమి ప్రభుత్వం ఏర్పడిన చేసిన అభివృద్ధిపై నేను చర్చకు ఛాలెంజ్ చేస్తున్నాను... ప్లేస్ మీరు డిసైడ్ చేసినా... నేను డిసైడ్ చేసినా చర్చకు సిద్ధం...' అని వైసీపీ నాయకులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సవాల్ విసిరారు. అయిదేళ్ల పాలనలో జగన్ రెడ్డి చేసేందేమీ లేదని, ఆయనదంతా చోరీ క్రెడిట్ అని , తమది అభివృద్ధి క్రెడిట్ అని అన్నారు. ఆయన చోరీ క్రెడిట్ ను చోరీ చేయాల్సిన దౌర్భాగ్యస్థితిలో ఎవరూ లేరన్నారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం రూ.60 లక్షలతో కరావులపల్లి నుంచి కరావులపల్లి తండా వరకు నిర్మించిన బీటీ రోడ్డు, రూ.2.47 కోట్లతో బూచేపల్లి నుంచి కొత్తపల్లి వరకు నిర్మించిన బీటీ రోడ్డును జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కలిసి మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో రహదారుల నిర్మాణాలకు, అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. రోడ్లేలేని గ్రామాలకు బీటీ, సీసీ రహదారులు నిర్మిస్తున్నారన్నారు. రోడ్లతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గత ఎన్నికల్లో తమ గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని ఆనాడు బూచేపల్లి గ్రామస్తులు తన దృష్టి తీసుకొచ్చారని మంత్రి సవిత గుర్తు చేశారు.

# విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రం గెజిట్.. చిరకాల స్వప్నం నెరవేరింది

మన్నించి చరిత్రాత్మక గెజిట్‌ను విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.2026, జూన్ 1వ తేదీ నుంచి విశాఖపట్నం కేంద్రంగా జోన్ అధికారిక కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని సీఎం చంద్రబాబు వివరించారు. వాల్తేరు డివిజన్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా పలాస - ఇచ్ఛాపురం వంటి కీలక సెక్షన్లను విశాఖ డివిజన్‌లో విలీనం చేయడం ద్వారా ఉత్తరాంధ్ర రవాణా రంగం ముఖచిత్రాన్ని మారుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నూతనంగా ఏర్పాటైన విశాఖపట్నం డివిజన్, రాయగడ డివిజన్‌ల మధ్య సమన్వయంతో రైల్వే వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఏపీ సీఎం ఆకాంక్షించారు. రాష్ట్రాభివృద్ధికి.. ప్రత్యేకించి ఉత్తరాంధ్ర పారిశ్రామిక వృద్ధికి ఈ రైల్వే జోన్ ఏర్పాటు దోహద పడుతుందని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నమైన విశాఖపట్నం రైల్వే జోన్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ రైల్వే శాఖ అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిన చారిత్రాత్మక క్షణమని ఆయన అభివర్ణించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్ర విజ్ఞప్తిని మన్నించి చారిత్రాత్మక గెజిట్ విడుదల చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. 2026 జూన్ 1వ తేదీ నుంచి విశాఖ కేంద్రంగా జోన్ కార్యకలాపాలు అధికారికంగా ప్రారంభం కానున్నాయని వెల్లడించారు.వాల్తేరు డివిజన్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా పలాస-ఇచ్ఛాపురం వంటి కీలక సెక్షన్లను విశాఖ డివిజన్‌లో విలీనం చేయడం శుభపరిణామమని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మార్పులతో ఉత్తరాంధ్ర రవాణా రంగ ముఖచిత్రం పూర్తిగా మారిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పడిన విశాఖ, రాయగడ డివిజన్ల మధ్య సమన్వయంతో రైల్వే వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా ఉత్తరాంధ్ర పారిశ్రామిక ప్రగతికి ఈ జోన్ ఏర్పాటు ఎంతగానో దోహదపడుతుందని ముఖ్యమంత్రి వివరించారు.రాష్ట్రంలో వాహన రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. వాహనం కొనుగోలు చేసిన చోటే రిజిస్ట్రేషన్ పూర్తిచేసేలా, వాహన డీలర్లనే అదనపు రిజిస్ట్రేషన్ అథారిటీగా గుర్తిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ విధానం ద్వారా కేవలం 24 గంటల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కావాలని, ప్రజలకు ఎలాంటి జాప్యం, ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అధికారులను స్పష్టంగా ఆదేశించారు. ఈ నిర్ణయంతో వాహనదారులు రిజిస్ట్రేషన్ కోసం రవాణా శాఖ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తప్పనుంది.సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందాలని, అందుకు అనుగుణంగా అధికారులు వినూత్న ఆలోచనలు చేయాలని దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వ సేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగాన్ని మరింత పెంచాలని సీఎం సూచించారు. ఏఐని సమర్థంగా వాడుకునేందుకు నిపుణులతో ఒక సలహా మండలిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, రాష్ట్రంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఒక వర్క్‌షాప్ నిర్వహించాలని చెప్పారు. ముఖ్యంగా మైనింగ్ కార్యకలాపాల పర్యవేక్షణకు మధ్యప్రదేశ్ డ్రోన్ వ్యవస్థను ఎలా వినియోగిస్తుందో అధ్యయనం చేసి, ఏపీలోనూ ఆ విధానాన్ని అమలు చేయాలని సూచించారు.రాష్ట్రంలో తీవ్రమవుతున్న ఎండలు, వడగాల్పుల నేపథ్యంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు 'అవేర్' సాంకేతికతను వాడుకోవాలన్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో వడదెబ్బ తగలకుండా మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా, ప్రతి జిల్లా కలెక్టర్‌కు తక్షణ అవసరాల నిమిత్తం రూ.1 కోటి చొప్పున నిధులు విడుదల చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, బోర్ల మరమ్మతులు చేపట్టాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ పథకాల అమలు తీరును, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు సీనియర్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. కార్యదర్శుల స్థాయి అధికారులు నెలలో 3 రోజులు, శాఖాధిపతులు (హెచ్ఓడీలు) 6 రోజులు, జిల్లా కలెక్టర్లు 8 రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలతో మమేకం కావాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణకు కాల్ సెంటర్ ద్వారా వివరాలు సేకరించాలని సూచించారు. అత్యవసర సేవలు మినహా మిగతా అన్ని ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లోనే అందించాలని స్పష్టం చేశారు. చేపల వేట నిషేధం ముగిశాక, 'అవేర్' డేటా ఆధారంగా చేపలు సమృద్ధిగా లభించే ప్రాంతాల వివరాలను మత్స్యకారులకు తెలియజేయాలని ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఏర్పాటు చేయాలనే నిర్ణయాలు తీసుకున్నారు. మంత్రివర్గ సమావేశం అనంతరం తీర్మానాలను సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి మీడియాకు వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణను వేగవంతం చేయాలని సీబీఐని కోరుతూ ప్రభుత్వం తరఫున కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా రెండో పంట కొనుగోలుకు సంబంధించి వరి, మక్కలు పండించిన రైతులు ఎవరూ అభద్రతకు లోనుకావొద్దని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఒక్క అడుగు కూడా వెనకడుగు వేయకుండా కొనుగోలు చేస్తుందని చెప్పారు. చేతికొచ్చిన పంట కొనుగోలు జరగకపోవడంతో అకాల వర్షంతో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించిందని, యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయడానికి వీలుగా ప్రతి నియోజకవర్గం, ప్రతి మండలంలో ఇన్‌చార్జి మంత్రులు రంగంలోకి దిగుతారని, రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

# విద్యలో బాలికల ప్రతిభ రాష్ట్ర అభివృద్ధికి కీలకం

మొత్తం ఉత్తీర్ణత శాతం 91.37 శాతంగా నమోదైంది.ఈ సంవత్సరం ఏపీ పాలిసెట్ కోసం మొత్తం 1,77,581 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. వీరిలో 1,63,008 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో 1,48,950 మంది విద్యార్థులు అర్హత సాధించడం విశేషం. ఈ ఫలితాలు రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యకు ఉన్న ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు.ఈసారి మొత్తం 91.37శాతం ఉత్తీర్ణతగా నమోదైంది. గత సంవత్సరాలతో పోలిస్తే ఇది మంచి ఫలితంగా అధికారులు భావిస్తున్నారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఈ ఫలితాలకు కారణమని అభిప్రాయపడ్డారు.ఈసారి ఫలితాల్లో బాలికలు బాలుర కంటే మెరుగైన ప్రదర్శన కనపరిచారు. బాలికల ఉత్తీర్ణత శాతం 93.57శాతంగా నమోదైంది. ఇది మహిళా సాధికారత దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు నిదర్శనంగా అధికారులు భావిస్తున్నారు.

**జిల్లాల వారీగా ఉత్తమ ఫలితాలు..**

గిరిజన ప్రాంతాల విద్యార్థులు కూడా ఈసారి అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. అల్లూరి సీతారామరాజు జిల్లా -- 99.11శాతం ఉత్తీర్ణతతో అగ్రస్థానం, పోలవరం జిల్లా 95.46శాతం ఉత్తీర్ణత, పార్వతీపురం మన్యం జిల్లా 93.45శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఈ ఫలితాలు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధి పెరుగుతున్నదానికి సూచనగా నిలుస్తున్నాని అధికారులు తెలిపారు.

**మంత్రి నారా లోకేశ్ అభినందనలు**

విద్యలో బాలికల ప్రతిభ రాష్ట్ర అభివృద్ధికి కీలకమని మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ఈ ఫలితాలను ప్రకటించిన మంత్రి లోకేశ్ విద్యార్థులను అభినందించారు. కష్టపడి చదివిన ప్రతి విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాష్ట్ర విద్యావ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఏపీ పాలిసెట్ ఫలితాలు రాష్ట్రంలో సాంకేతిక విద్యకు పెరుగుతున్న ప్రాధాన్యాన్ని చూపిస్తున్నాయని తెలిపారు. 90 శాతానికి పైగా ఉత్తీర్ణత, బాలికల అద్భుత ప్రదర్శన, గిరిజన జిల్లాల రికార్డు ఫలితాలు ఈసారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

**ఆన్‌లైన్‌లో ఫలితాలు అందుబాటులో**

ఏపీ పాలిసెట్ ఫలితాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్ ద్వారా ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. ప్రభుత్వం ప్రారంభించిన మన మిత్ర వాట్సాప్ సేవల ద్వారా కూడా ఫలితాలను పొందవచ్చు. ఈ అవకాశం విద్యార్థులకు మరింతగా ఉపయోగపడనుంది.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. శాంతిభద్రతల విషయంలో కరీంనగర్ పోలీసులు ఘోరంగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. పోలీసులు సీఎంకు ప్రైవేట్ ఆర్మీలా పని చేస్తున్నారని, బెంగళూరు నుంచి ప్రైవేట్ హ్యాకర్లను తీసుకువచ్చి బీఆర్ఎస్ నాయకులు, జర్నలిస్టుల ఫోన్లను హ్యాక్ చేస్తున్నారని ఆరోపించారు. అంతకుముందు సంగారెడ్డి సెంట్రల్ జైలులో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్‌ను కేటీఆర్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేసిన క్రిశాంక్‌పై 35పైగా కేసులు నమోదు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అరాచకాలపై ప్రశ్నించడమే ఆయన చేసిన తప్పా? అని ఆయన ప్రశ్నించారుకరీంనగర్ కార్పొరేషన్, మే 4 : బీఆర్ఎస్ నాయకులను వెంటపడి వేధించడం కాదని, చేతనైతే ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ డిమాండ్ చేశారు. పోలీసులు, ప్రభుత్వం మొద్దునిద్ర వీడాలని, దోపిడీ దొంగలను పట్టుకోవాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసుల్లో కూడా మంచి వారు ఉన్నారని, వారితో తమకు ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారు. కానీ, కొంత మంది పోలీసులు ప్రజలకు రక్షణ కల్పించకుండా అత్యుత్సాహం చూపుతున్నారని, కాంగ్రెస్ ప్రైవేట్ సైన్యంగా పనిచేస్తున్నారని, తమ నాయకులను తప్పుడు కేసులతో వేధిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.

# అమరావతిలో 'ఇంద్రభవనం' - చంద్రబాబు భారీ అవినీతి

అంతులేని దోపిడీ జరుగుతోందని ఆరోపించారు. మేరుగు నాగార్జున మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. "రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పూర్తిగా పడకన పడ్డాయి. రాజధానిలో ఎకరం రూ.50 కోట్లు ఉందంటూ ప్రచారం చేస్తున్నారు. వారు మాత్రం ఐదు ఎకరాలను కూడా రూ.3.5 కోట్లకే ఎలా కొన్నారు? అంటే జనాన్ని మోసం చేస్తున్నారా? లేక సీఆర్‌డీఏకి ట్యాక్సులు ఎగ్గొట్టారా? వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 50 వేలమంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తే చంద్రబాబు రద్దు చేశారు. చంద్రబాబు మాత్రం భారీ బంగ్లాలు కట్టుకోవచ్చుగానీ పేదలు మాత్రం ఇళ్లు కట్టుకో కూడదా? ఇదేనా చంద్రబాబు రాజనీతి? చివరికి చంద్రబాబు ఇంటి చుట్టుపక్కల కూడా ఎవరూ ఉండకుండా గ్రీన్ జోన్ ప్రకటించటం అన్యాయం. రెండు లక్షల కోట్ల ప్రజాధనంతో ఏర్పాటు చేసే మౌలిక సదుపాయాలు ఎవరి కోసం?" అని మేరుగు నాగార్జున నిలదీశారు. రాష్ట్రంలో చంద్రబాబు పాలన పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని, అమరావతి పేరుతో భారీ దోపిడీకి పాల్పడుతున్నారని వైయస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి మేరుగు నాగార్జున తీవ్రంగా మండిపడ్డారు. మంగళవారం తాడేపల్లి లోని వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు వ్యక్తిగత స్వార్థం కోసం రాజధానిని ఎలా వాడుకుంటున్నారో ఆధారాలతో సహా వివరించారు. రాజధాని అమరావతిలో ఎకరా రూ.50 కోట్లని ప్రపంచానికి నమ్మబలికిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తన కోడలు నారా బ్రాహ్మణి పేరు మీద 5 ఎకరాల్లో నిర్మిస్తున్న 'రాజభవనం' స్థలాన్ని మాత్రం గజం రూ.7,500కే కొనుగోలు చేసి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టారని మేరుగు నాగార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఒక నీతి.. తన స్వార్థానికి మరో నీతిగా వ్యవహరిస్తూ, తన ఇంటి పక్కన సామాన్యులు ఉండకూడదని 'గ్రీన్ జోన్' పేరుతో కుట్రలు చేస్తున్న చంద్రబాబు పాలనపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే...అమరావతి ప్రాంతంలో భూముల విలువ ఎకరా రూ. 50 కోట్లు పలుకుతోందని ప్రపంచానికి నమ్మబలికిన చంద్రబాబు, తన కుటుంబం కోసం భూములు కొనేటప్పుడు మాత్రం అసలు రంగు బయటపడింది. తన కోడలు నారా బ్రాహ్మణి పేరుతో అమరావతిలో 5 ఎకరాల స్థలంలో రూ. వందల కోట్లతో ఇంద్రభవనం నిర్మిస్తున్నారు. ప్రజలకు చెప్పే ధరలకు, చంద్రబాబు కొన్న ధరలకు పొంతనే లేదు. తాను గజం రూ. 7,500 కే కొనుగోలు చేసి, ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఆదాయానికి గండి కొట్టారు. చంద్రబాబు కొన్న 25 వేల గజాల స్థలంలో ఏకంగా 1000 గజాల శ్మశాన భూమి కూడా ఉంది. ల్యాండ్ ఫూలింగ్ లో 9.22 ఫార్మ్ 163 బి లో శ్మశాన భూమి అని ఉంది. దాని వైపు వెళ్లడం లేదు. ప్రజలందరికీ రూ.50 కోట్లు ఎకరా అని చెప్పి మూడు రూ.3 కోట్లకు ఎలా కొన్నారు.

# హెల్మెట్ ధరిద్దాం.. ప్రాణాలు కాపాడుకుందాం

కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. హెల్మెట్ ధరిద్దామని... ప్రాణాలు కాపాడుకుందాం అంటూ నినదించారు. పాయకరావుపేట నియోజకవర్గంలో హోంమంత్రి అనిత పర్యటించారు.. రోడ్డు ప్రమాదాల నివారణపై అడ్డరోడ్డు నుంచి నక్కపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో అనిత పాల్గొన్నారు. సురక్షిత రోడ్లు.. సురక్షిత జీవితం అంటూ హెల్మెట్లతో ర్యాలీ తీశారు.హెల్మెట్ ధరిద్ధం- సురక్షితంగా పయనిద్దాం అంటూ అనిత నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. అనంతరం అనిత మాట్లాడారు. చాలామంది రూ.2 లక్షల విలువ గల బైక్‌ను వాడతారు గాని, హెల్మెట్‌ను మాత్రం ధరించరని చెప్పుకొచ్చారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ కచ్చితంగా హెల్మెట్‌ను ధరించాలని సూచించారు. ప్రాణం చాలా విలువైనదని... ప్రాణం కన్నా ఏది ఎక్కువ కాదని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ఒక్క నెల్లోనే చాలా రోడ్డు ప్రమాదాలు జరిగాయని వెల్లడించారు. ఈ రోడ్డు ప్రమాదాల్లో పలువురు చనిపోవడం చాలా బాధాకరమని... ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ఎవరైనా హెల్మెట్ ధరించాల్సిందేనని స్పష్టం చేశారు. నాయకులైన హెల్మెట్ ధరించకుండా రోడ్డుపైకి వస్తే డబల్ ఫైన్ వేయాలని పోలీసులను హోంమంత్రి అనిత ఆదేశించారు.నక్కపల్లి, మే 5: రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా, ప్రజలలో అవగాహన కల్పించేందుకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పాయకరావుపేట నియోజకవర్గంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.మంగళవారం ఉదయం ఎస్.రాయవరం మండలం తిమ్మాపురం ఫ్లైఓవర్ (అడ్డురోడ్డు) వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ, నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు కొనసాగింది. "సురక్షిత రోడ్లు - సురక్షిత జీవితం" అనే నినాదంతో సాగిన ఈ ర్యాలీలో మంత్రి స్వయంగా హెల్మెట్ ధరించి బైక్ నడుపుతూ సుమారు 500 మంది యువత మరియు పోలీసు సిబ్బందిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా వాహనదారులకు మంత్రి స్వయంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ ?ప్రాణం వెలకట్టలేనిదన్నారు. రెండు లక్షల రూపాయలు పెట్టి బైక్ కొనేవారు, తమ ప్రాణాన్ని కాపాడే వెయ్యి రూపాయల హెల్మెట్‌ను కొనేందుకు వెనుకాడుతున్నారన్నారు. ప్రాణం కన్నా ఏదీ ఎక్కువ కాదని,మీరు లేకుండా మీ కుటుంబం రోడ్డున పడకూడదంటే హెల్మెట్ ధరించడం తప్పనిసరని చెప్పారు. రాజకీయ నాయకులు హెల్మెట్ లేకుండా కనిపిస్తే వారికి రెట్టింపు జరిమానా విధించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

## అన్ని సమస్యలను చర్చలు, దౌత్య మార్గాల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలి

ఇరాన్ చేసిన దాడి ప్రపంచ దేశాలను ఉలిక్కిపడేలా చేసింది. కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత జరిగిన తొలి భారీ దాడి ఇదే. ఈ దాడిలో ముగ్గురు భారతీయులు గాయపడటంపై భారత ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.సామాన్య పౌరులు, పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ కష్టకాలంలో యూఏఈకి భారత్ పూర్తి అండగా నిలుస్తుందని ఆయన ప్రకటించారు. దౌత్యం, పరస్పర చర్చల ద్వారానే అన్ని సమస్యలకు శాంతియుత పరిష్కారం లభిస్తుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉద్ఘాటించింది. ఇరాన్ తన దాడులను తక్షణమే నిలిపివేయాలని, అంతర్జాతీయ చట్టాలకు లోబడి హార్మూజ్ జలసంధి ద్వారా స్వేచ్ఛా వాణిజ్యానికి సహకరించాలని కోరింది.ఫుజైరాపై ఇరాన్ ప్రయోగించిన 15 క్షిపణులు, నాలుగు డ్రోన్లను తమ వాయు రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నట్లు యూఏఈ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అయితే ఒక డ్రోన్ అక్కడి చమురు కేంద్రంపై పడటంతో మంటలు చెలరేగి, అక్కడ పనిచేస్తున్న ముగ్గురు భారతీయులు గాయపడ్డారు. బ్రిటన్‌కు చెందిన రెండు కార్గో నౌకలు సైతం ఈ దాడుల వల్ల మంటల్లో చిక్కుకున్నట్లు సమాచారం. ఈ దాడిపై ఇరాన్ నేరుగా స్పందించకపోయినా.. అమెరికా, యూఏఈలు అకారణంగా బురదలో కూరుకుపోవద్దని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి హెచ్చరించారు.భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పై జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు. ఈ దాడుల్లో ముగ్గురు భారతీయ పౌరులు గాయపడటం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే పౌరులు, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఈ క్లిష్ట సమయంలో భారత్ పక్షాన యూఏఈకి పూర్తి సంఘీభావం తెలుపుతున్నట్లు పేర్కొన్న ప్రధాని, అన్ని సమస్యలను చర్చలు, దౌత్య మార్గాల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పునరుద్ఘాటించారు.ప్రాంతీయ శాంతి, గ్లోబల్ ఎనర్జీ సెక్యూరిటీని దృష్టిలో ఉంచుకుని ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు. హార్మూజ్ జలసంధి ద్వారా సురక్షితమైన, నిరంతరాయమైన నౌకాయానాన్ని నిర్ధారించడం అంతర్జాతీయ ఇంధన భద్రతకు, ప్రాంతీయ స్థిరత్వానికి అత్యంత కీలకమని ఆయన ట్వీట్ చేశారు. భారత పౌరుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూనే, మధ్యప్రాచ్యంలో శాంతి నెలకొనడానికి భారత్ తన మద్దతును ఎల్లప్పుడూ కొనసాగిస్తుందని మోడీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధాని నరేంద్ర మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై పశ్చిమ బెంగాల్ భయపడాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు.ఆ రాష్ట్రంలో ఎవీజ అధికారం కోల్పోయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. పశ్చిమ బెంగాల్లో భయాందోళనలకు విముక్తి కలిగిందన్నారు. భారతీయ జనతా పార్టీ గెలుపు ప్రతీకారం కాదని... ఇది మార్పునకు సంకేతం అంటూ వ్యాఖ్యానించారు.పశ్చిమ బెంగాల్లో తొలిసారి భయానికి బదులు ప్రజాస్వామ్యం గెలిచిందన్నారు. గెలిచిందని విమర్శిం చారు. అదే సమయంలో తాను సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను లోక్‌భవన్‌కు వెళ్లనని, అక్కడకు వెళ్లి రాజీనామా చే యాల్సిన అవసరం కూడా లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో తాము ఓడిపోలేదని, బీజేపీ సీట్లు దొంగిలించిన కారణంగానే ఓడిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని మమతా బెనర్జీ మరోసారి ఆరోపించారు. . తన ఓటమిని జీర్ణించుకోలేకపోతున్న మమతా కోల్‌కతా నుంచి ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ..' మేము ఎన్నికల్లో ఓడిపోలేదు. 100 సీట్లను బిజెపి దొంగిలించింది.

# వాల్మీకీలకు ఎస్టీ హోదా ఎప్పుడు..?

ప్రత్యేక నిధులు కేటాయించాలి -- రాష్ట్ర అధ్యక్షుడు మారెళ్ల అంజి డిమాండ్..



**పత్తికొండ మే 05(స్ఫూర్తి పత్రిక) :** పత్తికొండ పట్టణంలోని సాయిబాబా దేవాలయ ఆవరణలో బోయా వాల్మీకి సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వాల్మీకి సమాజానికి సంబంధించిన కీలక సమస్యలు ప్రస్తావించబడ్డాయి. రాష్ట్ర అధ్యక్షుడు మారెళ్ల అంజి మాట్లాడుతూ వాల్మీకీలను ఆదివాసులుగా గుర్తించి ఎస్టీ జాబితాలో చేర్చాలని గట్టిగా డిమాండ్ చేశారు.రాజకీయ పార్టీల కోసం కష్టపడి పనిచేస్తున్న వాల్మీకి సోదరులను అవసరమైనప్పుడు వాడుకుని, తర్వాత పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. పార్టీల కోసం పనిచేస్తూ మరణించిన వారికి సరైన గుర్తింపు, వారి కుటుంబాలకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలూరు టీడీపీ సురేంద్ర, గడ్డం నాగరాజు, కౌశిక్ నాయుడు, డ్రైవర్ రాముడు, టిడీపీ రాముడు, వైసీపీ రాముడు, సుంకన్న, సూర్యనాయుడు వంటి పలువురు వాల్మీకి సోదరులు పార్టీల కోసం పని చేస్తూ మరణించినప్పటికీ ఇప్పటివరకు న్యాయం జరగలేదని తెలిపారు.

## ప్రధాన డిమాండ్లు

వాల్మీకి ఫెడరేషన్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలి

వాల్మీకీల అభివృద్ధికి ?1000 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించాలి

పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలి

వాల్మీకీల కోసం ప్రత్యేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలి

ప్రతి నియోజకవర్గంలో కల్యాణ మండపాలు నిర్మించాలి

ప్రతి గ్రామంలో వాల్మీకి విగ్రహాల కోసం 15% నిధులు కేటాయించాలి

జిల్లా వ్యాప్తంగా పార్టీల కోసం పనిచేస్తూ మరణించిన వాల్మీకి సోదరులందరికీ న్యాయం జరిగేలా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.అనంతరం మరణించిన వాల్మీకి సోదరులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో బీవీఎస్ రాష్ట్ర యువజన అధ్యక్షుడు ఆలూరు గోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై అవగాహన సదస్సు.






## శక్తి యాప్ వినియోగం -- బాల్యవివాహాలపై కఠిన హెచ్చరిక..

**ఆలూరు మే 05 (స్ఫూర్తి పత్రిక) :** ఆలూరు పట్టణంలోని ఇబ్రహీం ఫంక్షన్ హాల్‌లో ఈరోజు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళలపై జరిగే లైంగిక వేధింపులు, అత్యాచారాలు, కుటుంబ వివాదాలు తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హాజరయ్యారు. అలాగే టీడీపీ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి, డీఎస్పీ వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా భయపడకుండా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి గోప్యత, భద్రతకు పూర్తి హామీ ఇస్తామని తెలిపారు.మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన లి"శక్తి యాప్"లిను ప్రతి మహిళ డౌన్‌లోడ్ చేసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులకు సమాచారం అందించేలా ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని చెప్పారు.

### బాల్యవివాహాలపై హెచ్చరిక

డీఎస్పీ వెంకట్రామయ్య మాట్లాడుతూ నిత్యజీవితంలో ఇంకా కొన్ని గ్రామాల్లో బాల్యవివాహాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న వయసులో పెళ్లిళ్లు జరపడం వల్ల పిల్లలు తమ భవిష్యత్తును కోల్పోతున్నారని, ఇది చట్టపరంగా తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు ఎక్కడైనా తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

### కుటుంబ బాధ్యతలపై అవగాహన

మహిళలు కుటుంబంలో కీలక పాత్ర పోషించాలని అధికారులు సూచించారు. ఇంట్లో భర్తలు మద్యం సేవించి వాహనాలు నడపకుండా నిరోధించడంలో మహిళల పాత్ర ముఖ్యమని తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని, కుటుంబ సభ్యుల భద్రత కోసమే అలాంటి చర్యలను అడ్డుకోవాలని సూచించారు. అవసరమైతే ఆర్థిక నియంత్రణ ద్వారా కూడా అలవాట్లను నియంత్రించవచ్చని అవగాహన కల్పించారు.టీడీపీ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలపై వేధింపులు, దాడులపై కఠిన చర్యలు తీసుకుంటూ భద్రతను బలోపేతం చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు, ఆశా వర్కర్లు, మహిళా పోలీస్ సిబ్బంది హాజరయ్యారు. పోలీసుల భద్రత మధ్య సదస్సు విజయవంతంగా నిర్వహించారు.


# తుంగభద్ర డ్యామ్ గేట్లు విజయవంతంగా బిగింపు


## ఖరీఫ్‌కు నీటి భరోసా




**హోళగుంద,మే 05, స్ఫూర్తి పత్రిక- :** తుంగభద్ర డ్యామ్ గేట్లను గడువులోగా విజయవంతంగా బిగించడం ద్వారా ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి భరోసా కలిగిందని తుంగభద్ర ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ--1 చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్, మాజీ సర్పంచ్ రాజా పంపన గౌడ్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వల్ల ఈ విజయాన్ని సాధించగలిగామని అన్నారు.గత ఏడాది భారీ వరదల కారణంగా తుంగభద్ర డ్యామ్ 19వ గేటు దెబ్బతినడంతో పెద్ద మొత్తంలో నీరు వృథాగా నదిలోకి విడుదల చేయాల్సి వచ్చిన విషయం గుర్తు చేశారు. ఆ సమయంలో ముఖ్యమంత్రి వెంటనే స్పందించి కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి, నీటి నిపుణులను పంపించి స్టాప్‌లాక్ వ్యవస్థ ద్వారా గేటును బిగించి డ్యామ్‌లోని నీటిని కాపాడిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు.ఇటీవల గడువులోగా మొత్తం 33 గేట్లను బిగించడం ద్వారా డ్యామ్ సురక్షితంగా మారిందని, ఇందుకు భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, తుంగభద్ర బోర్డు అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో కీలకమైందని అభినందనలు తెలిపారు.ఆలూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి, వైకుంఠం ప్రసాద్ ఆధ్వర్యంలో దాదాపు రూ.200 కోట్లతో రహదారి నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా వేదావతి నది హగరి వంతెన మరమ్మత్తులు, హోళగుందలో అదనపు ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం వంటి పనులను అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.జలధార, జలహారతి పథకాల ద్వారా చేపడుతున్న పనులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, ఆంధ్రప్రదేశ్ వాటా మేరకు తుంగభద్ర డ్యామ్ నుంచి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ఎరువులు, విత్తనాలు, మందుల ధరలను పెంచితే రైతులు తీవ్రంగా నష్టపోతారని,ఈ ధరలను నియంత్రించి రైతులకు భారం తగ్గించే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్, బాబి, విజయ్ గోపి, మహబూబ్ బాషా, అల్తాఫ్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాల ఆకస్మిక తనిఖీ





:- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు...!

:- ఏడీఏ చెంగళ రాయుడు, ఏ ఓ ఆనంద్ లోకదళ్

**హోళగుంద, మే 5, స్ఫూర్తి పత్రిక- :** రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యంగా హోళగుంద మండల కేంద్రంలోని పలు ఎరువులు, విత్తన దుకాణాల్లో ఆలూరు ఏడీఏ ఎం. చెంగళ రాయుడు, మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా స్థానిక కోరమండల్ ఫెర్టిలైజర్స్, బిస్మిల్లా ఫెర్టిలైజర్స్, జువారీ ఫార్మ్ హబ్ లిమిటెడ్ ప్రసన్న ఆంజనేయ సీడ్స్,కిసాన్ మాల్ తదితర దుకాణాలను అధికారులు పరిశీలించారు. షాపుల్లోని విత్తనాల లైసెన్స్‌లు, అనుమతి పత్రాలు మరియు స్టాక్ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి డీలర్ రైతులకు నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పి ధరలకే విక్రయించాలని అన్నారు.ఎవరైనా అధిక ధరలకు అమ్మినా, అనుమతి లేని లేదా నకిలీ విత్తనాలు విక్రయించినా అటువంటి డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా విత్తనాలు, ఎరువులు లేదా పురుగుమందులు కొనుగోలు చేసిన రైతులకు ఖచ్చితంగా నగదు రసీదు ఇవ్వాలని స్పష్టం చేశారు. అనుమతి పొందిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలని రైతులకు సూచించారుకొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, పంట కాలం పూర్తయ్యే వరకు ఆ బిల్లును జాగ్రత్తగా దాచుకోవాలని సూచించారు.విత్తన మొలకలో గానీ, పంట ఎదుగుదలలో గానీ సమస్యలు తలెత్తితే.. తయారీదారుల నుండి నష్టపరిహారం పొందడానికి విత్తన కొనుగోలు బిల్లు అత్యంత కీలకమన్నారు.గ్రామాల్లో ఎవరైనా నకిలీ లేదా లూజు విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి, దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వి ఎ ఓ విరుపాక్షి, మండల వ్యవసాయ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు రాజముద్ర కలిగిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



**హోళగుంద, మే 5, స్ఫూర్తి పత్రిక- :** మండల పరిధిలోని నాగరకన్వి గ్రామ రైతులకు మంగళవారం నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు,టిడిపి యువనాయకులుఅర్హులైన రైతులకు భూ హక్కు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు రారావి సిద్దు, షాలి.అమాన్ మాట్లాడుతూ,గతంలో రైతుల పాస్ పుస్తకాలపై రాజకీయ నాయకుల ఫోటోలను ముద్రించడం స్వార్థ రాజకీయాలకు నిదర్శనమని, అది రైతుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని ధ్వజమెత్తారు."పాస్ పుస్తకం అనేది రైతు కష్టార్జితానికి గుర్తింపనీ,దానిపై రాజకీయ ముద్రలు వేయడం సరికాదన్నారు. ఇప్పుడు రైతులకు వారి హక్కులను పూర్తి గౌరవప్రదంగా తిరిగి అందిస్తున్నామని తెలిపారు.శ్రీ భూ వివాదాలకు తావులేకుండా, పారదర్శకంగా రైతులకు యాజమాన్య హక్కులు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తమ భూములకు సంబంధించిన అధికారిక పత్రాలు అందడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం వీఆర్వో సురంజిని,రైతులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహశీల్దార్ లక్ష్మీరాజు



**హొళగుంద, మే 5, స్ఫూర్తి పత్రిక: –** మండల కేంద్రంలోని పలు రేషన్ షాపులను తహశీల్దార్ లక్ష్మీరాజు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని షాప్ నెంబర్ 1324003 మరియు 1324032లను సందర్శించిన తహశీల్దార్, అక్కడ స్టాక్ రిజిస్టర్లను, నిల్వ ఉన్న సరుకులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్డుదారులకు ప్రభుత్వం నిర్ణయించిన పరిమాణంలో నాణ్యమైన బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకులను నిర్ణీత సమయంలోగా పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు.తూకంలో తేడాలు వచ్చినా, పంపిణీలో అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రేషన్ షాపుల పనితీరుపై ప్రజలు సంతృప్తిగా ఉండాలని, ఎటువంటి ఫిర్యాదులకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని డీలర్లకు సూచించారు.ఈ తనిఖీలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గూళ్యం గ్రామంలో అగ్ని ప్రమాదం..

గుడిసెలు, గడ్డి వాములు దగ్ధం... బాధితుల ఆవేదన..






**హాలహర్వి మే 05 (స్ఫూర్తి పత్రిక) :** హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో సంగాల గాదిలింగ, సంగాల మల్లి కుటుంబాలకు చెందిన రెండు గుడిసెలు పూర్తిగా దగ్ధమయ్యాయి. అలాగే అయ్యాళి చిదానంద, టోనే లింగప్పలకు చెందిన నాలుగు గడ్డి వాములు అగ్నికి ఆహుతయ్యాయి.గుడిసెలు కాలిపోవడంతో బాధితులు నివాసం కోల్పోయి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న హాలహర్వి ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను అడిగి తెలుసుకున్నారు.అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. బాధితులకు తక్షణ సహాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఓటర్లు చాటుతున్నదేమిటి?

ప్రజలేమనుకుంటున్నారో పట్టకుండా స్వోత్కర్షలతో, ప్రచారార్భాటాలతో పొద్దుపుచ్చే అధికార పార్టీలకు ఓటర్లు గుణపాఠం నేర్పారు. సోమవారం ఉదయం ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది మొదలు బెంగాల్‌లో బీజేపీ అప్రహతిహతంగా దూసుకెళ్లి, డబుల్ సెంచరీ ఖాయం చేసుకుంది. ఆ పార్టీకి 208 రాగా, టీఎంసీ 79 దగ్గర ఆగిపోయింది. ఆ రాష్ట్రంలో మూడు దఫాలు విజయకేతనం ఎగరేసి అధికారంలో కొనసాగిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సొంత నియోజకవర్గం భవానీ పూర్‌లో గెలుపోటముల మధ్య ఊగిసలాడుతూ ఉత్కంఠ రేపారు. మెజారిటీ క్రమేపీ కోల్పోతూ చివరకు ఓడారు. అటు తమిళనాడులో వరసగా రెండుసార్లు అధికార పీఠం కైవసం చేసుకున్న డీఎంకే అధినేత, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కూడా తమిళ హీరో విజయ్ కొత్తగా స్థాపించిన తమిళ వెట్రి కళగం(టీవీకే) ప్రభంజనం ముందు నిలబడ లేకపోయారు. బెంగాల్‌లో మమత మాదిరే ఓటమిపాలయ్యారు. ఆయన కుమారుడు, ఉపముఖ్యమంత్రి ఉదయనిధి గెలుపు ఉన్నంతలో ఊరట. కేరళలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ కూటమిపై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతి రేకతను కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ సొమ్ముచేసుకోగలిగింది. అస్సాంలో బీజేపీ, పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమి విజేతలుగా నిలిచాయి. అయితే కర్ణాటక మినహా దక్షిణాదిలో మరే రాష్ట్రంలోనూ పాగావేయని బీజేపీని కేరళ, తమినాడు మళ్లీ నిరాశ పరిచాయని చెప్పాలి. తృణమూల్ పాలన అధ్వాన్నంగా ఉన్నదని సంకేతాలు వస్తూనే ఉన్నాయి. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా... అంతకుమించి అవినీతి, దౌర్జన్యం కట్టుదాటాయి. జనంనుంచి వసూలు చేసిన లంచాల సొమ్ము తక్షణమే వెనక్కివ్వాలంటూ 2019లో మమత సొంత పార్టీ నేతలకు బహిరంగంగా అల్టిమేటం ఇవ్వటం పెను సంచలనం. ఆ పిలుపు ఫలించింది. జనం సైతం పార్టీలో అవినీతిపరులకూ, ఆమెకూ మధ్య విభజన రేఖ గీసుకున్నారు. కానీ ఆపై అవినీతిని ఆమె చూసీచూడనట్టు వదిలేశారు. దాని పర్యవసానమే ఈ ఫలితాలు. బెంగాల్‌లో ఎన్నికల సంఘం(ఈసీ) ఓటర్ల జాబితా సవరణ పేరుతో ఓవరాక్షన్ చేయపోయినా కొంత అటూ ఇటూగా ఇవే ఫలితాలొచ్చేవి. జాబితాలకు కోతలు పెట్టడం లేదా కొత్త పేర్లు చేర్చడం అనే రెండు ప్రక్రియల్లోనూ తనది అసమర్థతే నని ఈసీ నిరూపించుకుంది. ఏదో యుద్ధం జరుగుతున్నదన్న స్థాయిలో రెండున్నర లక్షలమంది భద్రతా బలగాలను దించటంవల్లా, 91 లక్షలమంది ఓట్ల తొలగింపువల్లా దేశానికి అప్రతిష్ఠ మిగిలింది. కేరళలో యూడీఎఫ్ 100కు పైగా స్థానాలు తన ఖాతాలో వేసుకుంది. 44 యేళ్ల తర్వాత అధికారంలోవున్న పార్టీ తొలిసారి వరసగా రెండుసార్లు గెలిచిన రికార్డు దక్కించుకుని గత ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ అందరినీ ఆశ్చర్యపరిచింది. బహుశా పార్టీలో అసమ్మతి లేనట్టయితే, అవినీతి ఆరోపణలు రానట్టయితే ఈ రికార్డు కూడా బద్దలయ్యేది. కానీ రెబెల్స్ బెడదతో సీపీఎం ఆ అదృష్టాన్ని చేజార్చుకుంది. స్వతంత్రులుగా బరిలోకి దిగి యూడీఎఫ్ మద్దతుపొంది గెలిచిన ముగ్గురూ పార్టీ శ్రేణుల్లో అంతర్గతంగా ఉన్న అసంతృప్తికి అద్దంపట్టారు. రెబెల్స్ లేవనెత్తిన అంశాలు ప్రభుత్వ పని తీరును ప్రశ్నార్థకం చేశాయి. 1957లో దేశంలోనే తొలిసారి వామపక్ష ప్రభుత్వం ఆవిర్భ వించటానికి దోహద పడిన రాష్ట్రమే దానికి చరమగీతం పాడటం గమనార్హం. ప్రస్తుతం దేశంలో మరెక్కడా వామపక్షాలు అధికారంలో లేవు సరిగదా... అత్తెసరు స్థానాలతో అవి వెలవెలబోతు న్నాయి. వచ్చేసారైనా కేరళ మళ్లీ ఆదరిస్తుందా అన్నది ప్రశ్నార్థకం.అయితే ఎన్నికల్లో గెలుపు వేరు, పాలన వేరు. భావోద్వేగాల ఆసరాతోనో, ఆల్ ఫ్రీ వాగ్దానాలతోనో అధికారం దక్కించుకోవచ్చు. కానీ ప్రజల ఆకాంక్షలు తీర్చటం, సమర్థవంతమైన పాలన అందించటం ఆ గెలుపంత సులభం కాదు. ఈ సంగతిని కొత్తగా పార్టీ పెట్టి అధికారానికి చేరువలో ఉన్న విజయ్ అయినా, బెంగాల్‌లో బీజేపీ అయినా తెలుసుకోవాలి. స్థానికంగా మమతకు దీటైన నాయకులు లేకపోయినా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల వ్యూహం, వారి ప్రచార హోరు పనికొచ్చాయి. ఈ గెలుపు నిరంతరం కావాలంటే స్థానికంగా నాయకత్వం ఎదగాలి. ఇచ్చిన హామీలు తీర్చాలి. విద్వేషపూరిత వాతావరణం అంతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి.

## బంపర్ ఆఫర్.. తక్కువ వడ్డీకే
# రూ.30 లక్షల హోమ్ లోన్.. సహా లిస్ట్‌లో ఉన్న బ్యాంకులివే!




మీరు హోమ్ లోన్ తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారా? అయితే మీకో మంచి అవకాశం అందుబాటులో ఉంది. తక్కువ వడ్డీకే రూ.30 లక్షల వరకు గృహ రుణాలు అందిస్తున్నాయి ప్రముఖ బ్యాంకులు. లిస్ట్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహా దిగ్గజ బ్యాంకులున్నాయి. మరి ఏ బ్యాంకులో వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో ఓసారి తెలుసుకుందాం.ప్రస్తుత రోజుల్లో సొంతింటి కలను నెరవేర్చుకోవడం అనేది చాలా ఖర్చుతో కూడుకున్న విషయం. పెద్ద మొత్తంలో డబ్బులు అవసరమవుతాయి. ఇళ్ల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అందుకే చాలా మంది బ్యాంకుల్లో గృహ రుణం తీసుకుంటున్నారు. అయితే, హోమ్ లోన్ కోసం దరఖాస్తు చేసుకునే ముందే పూర్తి ప్రక్రియ గురించి తెలుసుకోవాలి. ఎందుకంటే హోమ్ లోన్ అంటే ఒక దీర్ఘకాలిక బాధ్యత అని గుర్తుంచుకోవాలి. 20, 30 సంవత్సరాల పాటు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. అలాగే తక్కువ వడ్డీకే లోన్స్ ఇస్తున్న బ్యాంకుల్లో రుణాలు తీసుకోవడం ద్వారా ఈఎంఐల భారం కాస్తయినా తగ్గించుకోవచ్చు.కొన్ని బ్యాంకులు ఫ్లోటింగ్ రేట్ వడ్డీ ఆఫర్ చేస్తుంటాయి. ఈ రుణాల వడ్డీ రేటు అనేది బ్యాంకుల బెంచ్‌మార్క్ రేటుతో లింక్ అయి ఉంటుంది. బెంచ్‌మార్క్ రేటులో ఏదైనా మార్పు జరిగినప్పుడు మీ వడ్డీ రేటులోనూ మార్పు ఉంటుంది. మరోవైపు.. ఫిక్స్‌డ్ రేట్ ఆఫ్ వడ్డీతోనూ లోన్స్ తీసుకోవచ్చు. మీ టెన్యూర్ మొత్తం స్థిరమైన వడ్డీ రేటు కొనసాగుతుంది. మరోకటి హైబ్రిడ్ లోన్స్ ఉంటాయి. వీటికి ఫిక్స్‌డ్ వడ్డీ రేటు, ఫ్లోటింగ్ వడ్డీ రేటు రెండింటి కాంబినేషన్ ఉంటుంది. అయితే మనం ఎంచుకునే ఆప్షన్ లో ఉండే ప్రయోజనాలు, నష్టాలను అంచనా వేయాలి. అలాగే హోమ్ లోన్ అర్హత అనేది మీకు వచ్చే ఆదాయం, తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని బట్టి ఉంటుంది. అలాగే మీకు లోన్ మంజూరయ్యే నాటికి ఉన్న రేటు స్టేట్

| బ్యాంకు పేరు | రూ.30 లక్షల వరకు లోన్‌పై వడ్డీ రేట్లు(శాతాల్లో) |
|---|---|
| బ్యాంక్ ఆఫ్ బరోడా | 9.15-10.65 |
| యూనియన్ బ్యాంక ఆఫ్ ఇండియా | 8.35-10.75 |
| పంజాబ్ నేషనల్ బ్యాంక్ | 8.45-10.25 |
| బ్యాంక్ ఆఫ్ ఇండియా | 8.40-10.85 |
| కెనరా బ్యాంక్ | 8.50-11.25 |
| యూకో బ్యాంక్ | 8.45-10.30 |
| బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర | 8.35- 11.15 |
| పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ | 8.50-10 |
| ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ | 8.40-10.60 |
| సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 8.45-9.80 |
| కోటక్ మహీంద్రా బ్యాంక్ | 8.70 నుంచి మొదలు |
| ఐసీఐసీఐ బ్యాంక్ | 8.75 నుంచి |
| యాక్సిస్ బ్యాంక్ | 8.75-13.30 |
| సౌత్ ఇండియన్ బ్యాంక్ | 8.70-11.70 |
| ఫెడరల్ బ్యాంక్ | 8.80 శాతం నుంచి |
| హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ | 8.75 |
| ఆర్‌బీఎల్ బ్యాంక్ | 8.90 శాతం నుంచి |
| ఎల్ఐసీ ఔసింగ్ ఫైనాన్స్ | 8.50-10.35 |
| బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ | 8.50 |
| పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ | 8.50-14.50 |

బండ తిరుపతి సమయం తెలుగులో డిజిటల్ కంటెంట్ ప్రొడ్యూసర్‌గా పనిచేస్తున్నారు. ఇక్కడ రోజూ బిజినెస్ రంగానికి సంబంధించిన వార్తలు రాస్తుంటారు. పర్సనల్ ఫైనాన్స్, ఇన్వెస్ట్‌మెంట్స్, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్లు, బంగారం వెండి ధరలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్లు అందిస్తుంటారు.

# డ్రైవింగ్ లైసెన్స్ పై కేంద్రం కొత్త రూల్స్



ఈ మధ్య కాలంలో నిత్యం రోడ్డు ప్రమాదాలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. వాహనదారులు నెమ్మదిగా, జాగ్రత్తగా వాహనాలను నడపాలని అధికారులు ఎన్ని సూచనలు చేసినా వాటిని పట్టించుకోకుండా అతివేగంతో ప్రయాణించి ప్రమాదాలకు కారణం అవుతున్నారు .దేశవ్యాప్తంగా నిత్యం వందలాది మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలను కోల్పోతున్నారు.ఈ తరుణంలోనే కేంద్రం ఓ సరికొత్త రూల్ తీసుకొచ్చింది. ఇకపై డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ కోసం ఆర్టీవో కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరమే లేదు. ప్రభుత్వ గుర్తింపు పొందినటువంటి డ్రైవింగ్ స్కూల్ లో లో ఈ ప్రక్రియను అంతా పూర్తి చేసుకోవచ్చు. దరఖాస్తుదారుడు టెస్ట్ లో ఉత్తీర్ణత సాధిస్తే.. స్కూళ్లు వారికి ధ్రువపత్రం అందజేస్తాయి. అయితే వాటితో పాటు ఆర్టీవో కార్యాలయంలో కూడా దరఖాస్తు చేసుకోవాలి. ఇటీవలే కేంద్రం విడుదల చేసిన ఈ మార్గదర్శకాలు జూన్ 01 నుంచి అమలులోకి రానున్నాయి.

## దిగ్గజ బ్యాంక్ బంపరాఫర్.. సేవింగ్స్ అకౌంట్, పై అత్యధిక వడ్డీ.. రూ. లక్ష జమ చేస్తే ఎంతొస్తుందో తెలుసా?




దాదాపు అన్ని బ్యాంకులు ప్రతి నెలా సేవింగ్స్ అకౌంట్ ఇంకా ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ రేట్లను సవరిస్తుంటాయి. వడ్డీ రేట్లు పెంచొచ్చు లేదా తగ్గించొచ్చు. లేదా స్థిరంగా కూడా ఉంచొచ్చు. రూ. 2 కోట్లకు లోబడిన లపై కొత్త వడ్డీ రేట్లు అమల్లోకి వచ్చాయి. 2024, మే 22 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వచ్చినట్లు బ్యాంక్ స్పష్టం చేసింది. ఈ వివరాల్ని చూద్దాం.హైదరాబాద్‌లో అసదుద్దీన్ ఒవైసీ ఎన్నిసార్లు గెలిచారు? ఆసక్తికర వివరాలుడీల్స్ చూడండిహైదరాబాద్‌లో అసదుద్దీన్ ఒవైసీ ఎన్నిసార్లు గెలిచారు? ఆసక్తికర వివరాలుఅమెజాన్ అప్లయన్సెస్ అప్‌గ్రేడ్ డేస్, నేడే చివరి రోజు ఎ ఏసీలు, రిఫ్రిజిరేటర్లు వాషింగ్ మెషీన్స్‌పై 55% వరకు తగ్గింపుడీల్స్ చూడండిఅమెజాన్ అప్లయన్సెస్ అప్‌గ్రేడ్ డేస్, నేడే చివరి రోజు ఎ ఏసీలు, రిఫ్రిజిరేటర్లు %ఢ% వాషింగ్ మెషీన్స్‌పై 55% వరకు తగ్గింపుప్రెగ్నెన్సీలో దంతాలు, చిగుళ్ళని కాపాడుకోండిలాడీల్స్ చూడండిప్రెగ్నెన్సీలో దంతాలు, చిగుళ్ళని కాపాడుకోండిలాప్రైవేట్ సెక్టార్‌కు చెందిన దిగ్గజ షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకు సేవింగ్స్ అకౌంట్, ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను సవరించింది. రూ. 2 కోట్ల కంటే తక్కువ చేసే డిపాజిట్లపై ఈ వడ్డీ రేట్లు అమల్లోకి వచ్చినట్లు స్పష్టం చేసింది. బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. ఈ కొత్త వడ్డీ రేట్లు మే 22నే అమల్లోకి వచ్చాయి. కొత్త వడ్డీ రేట్ల ప్రకారం.. ఇప్పుడు జనరల్ కస్టమర్లకు అత్యధికంగా డిపాజిట్లపై 8 శాతం వడ్డీ వస్తుండగా.. ఇదే సమయంలో సీనియర్ సిటిజెన్లు అదనంగా 55 బేసిస్ పాయింట్లు అంటే 8.55 శాతం వడ్డీ పొందుతున్నారు. ఇది 19 నెలల నుంచి 20 నెలల డిపాజిట్లపై వర్తిస్తుంది. ఇక సేవింగ్స్ అకౌంట్ల విషయానికి వస్తే అత్యధికంగా ఈ బ్యాంకు 8 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఇలా..7-45 రోజుల ఎఫ్‌డీపై సాధారణ ప్రజలకు 3.75 శాతం, సీనియర్ సిటిజెన్లకు 4.25

# పాలస్తీనాను దేశంగా గుర్తించిన ఐర్లాండ్, నార్వే, స్పెయిన్.. ఇజ్రాయిల్ కీలక నిర్ణయం

ఇజ్రాయిల్‌కి వ్యతిరేకంగా పాలస్తీనాకు మద్దతుగా పాశ్చాత్య దేశాలు కీలక ఎత్తుగడను తీసుకున్నాయి. ఇప్పటికే అమెరికా, ఇతర యూరప్ దేశాల్లో పాలస్తీనాకు మద్దతుగా విద్యార్థులు పలు యూనివర్సిటీల్లో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తున్నారు.ఇదిలా ఉంటే, తాజాగా ఐర్లాండ్, నార్వే,స్పెయిన్ దేశాలు పాలస్తానాను అధికారికంగా ఒక దేశంగా గుర్తించాయి. గాజాలో ఇజ్రాయిల్-హమాస్ మిలిటెంట్లకు తీవ్రంగా యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం వెలువడింది. ఈ నిర్ణయంపై ఇజ్రాయిల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఐర్లాండ్, నార్వేల్లోని తన రాయబారుల్ని వెంటనే వెనక్కి రావల్సిందిగా ఆదేశించింది.ఉమామహేశ్వర్ ఏసీబీ కేసులో కొత్త ట్విస్ట్.. పోలీసులతోనే బినామీ వ్యాపారాలుబుధవారం ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి ఇజ్రాయిల్ కాట్జ్ మాట్లాడుతూ..” నేను ఐర్లాండ్, నార్వేలకు స్పష్టమైన, నిస్సందేహమైన సందేశాన్ని పంపుతున్నాను. ఇజ్రాయిల్ తన సార్వభౌమత్వాన్ని బలహీనపరిచే, దాని భద్రతకు అపాయం కలిగించే వారి పట్ల మౌనంగా ఉండదు” అని అన్నారు. పాలస్తానాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తూ ఆ దేశాలు తీసుకున్న నిర్ణయాల నేపథ్యంలో ఐర్లాండ్, నార్వేలోని ఇజ్రాయిల్



రాయబారుల్ని తక్షణమే రీకాల్ చేయాల్సిందిగా ఆదేశించినట్లు వెల్లడించారు. ఇదిలా ఉంటే స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ మాట్లాడుతూ మే 28 నుంచి తమ దేశం కూడా పాలస్తీనాను ఒక దేశంగా గుర్తించిందన్నారు, అయితే దీనిపై స్పెయిన్‌కి ఇజ్రాయిల్ వార్నింగ్ ఇచ్చింది.‘‘ఐరిష్- నార్వేజియన్ మూర?త్వం మమ్మల్ని నిరోధించలేదు. మా లక్ష్యాలను సాధించాలని నిర్ణయించుకున్నాము. మా పౌరుల భద్రతను పునరుద్ధరించడం, హమాస్‌ని కూల్చివేయడం, బందీలను ఇంటికి తీసుకురావడం మా లక్ష్యం, వీటి కంటే న్యాయమైన కారణాలు లేవు” అని ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి అన్నారు. అయితే, మధ్యప్రాచ్యంలో శాంతికి తమ నిర్ణయం దోహదపడుతుందని పాలస్తీనాను దేశంగా గుర్తించిన నార్వే, ఐర్లాండ్, స్పెయిన్ దేశాలు చెబుతున్నాయి. మరోవైపు యూరోపియన్ యూనియన్ దేశాలు స్లోవేకియా, మల్టాలు కూడా శాశ్వత శాంతి కోసం రెండు-దేశాల పరిష్కారం అవసమని చెప్పింది. ఐక్యరాజ్యసమితిలోని 193 సభ్యదేశాలలో మొత్తం 143 పాలస్తీనా దేశాన్ని గుర్తించాయి. పాలస్తీనా రాజ్యాన్ని అధికారికంగా గుర్తించని దేశాలలో మరియు న్నాయి.

# ఖగోళంలో ఏం జరుగుతోంది వందేండ్ల క్రితం కనిపించిన ప్లానెట్ 9 ఏమైపోయింది

9 ఎ ఈ నేల నాది, ఈ ఇల్లు నాది అనుకునే భావనల నుంచి కాస్త బయటకు వచ్చి%ొ% చీకటివేళ ఆకసాన్ని చూస్తే, పలకరిస్తున్నట్టుగా మిణుకుమిణుకుమనే తారలు. వాటి మధ్య సొట్టబుగ్గలతో జాబిలి, ఆ జాబిలికి కాస్త దూరంగా స్థిరంగా కాంతిని ప్రతిఫలించే గ్రహాలు. ఇప్పుడంటే నేల మీద పరుగులు పెరిగి, నింగి వంక చూసే తీరిక, ఓపిక ఉండటం లేదు కానీ%ొ% ఒకప్పుడు ఆకాశం వంక చూడటం, గ్రహగతులను గమనించడం చాలామందికి తెలిసిన విద్యగానే ఉండేది. అలా చూస్తూనే గ్రహాలను, నక్షత్రాలను వేర్వేరుగా గుర్తించారు. మన సౌరకుటుంబంలో ఉన్న బుధుడు, శుక్రుడు, భూమి, అంగారకుడు, గురుడు, శని గ్రహాలను కేవలం కంటి చూపుతోనే కనిపెట్టారు అంటే ఆశ్చర్యంగా ఉండవచ్చు. యురేనస్, నెప్ట్యూన్, ప్లూటోలను మాత్రమే టెలిస్కోప్ సాయంతో కనుగొన్నారు. వాటిలో ప్లూటో.. గ్రహం హోదాను కోల్పోయాక నవగ్రహాలు కాస్తా అష్టగ్రహ కూటమిగా మిగిలిపోయాయి. కథ ఇక్కడితో ఆగలేదు. నెప్ట్యూన్ ఆవల ఓ భారీ గ్రహం ఉందనే వార్తలు ఆసక్తి కలిగిస్తున్నాయి. ఆ గ్రహపు స్థితిగతుల మీద కచ్చితమైన సమాచారం లేకపోయినా%ొ% దాని ఉనికి మీద మాత్రం సందేహాలు వీడిపోతున్నాయి.అంతరిక్షంలో ఏం జరుగుతున్నదో, ఆకాశంలో ఎక్కడ ఏముందో తెలుసుకునేందుకు ఇప్పుడు సవాలక్ష మార్గాలున్నాయి. కానీ ఒకప్పుడు కేవలం కంటిచూపు, మస్తిష్కంలో సాగే విశ్లేషణలు, తాళపత్రాల మీద లెక్కలే ఆధారంగా ఉండేవి. టెలిస్కోప్ వచ్చాక, ఆవిష్కరణల వేగం పుంజుకుంది. హాన్స్ లిపర్‌షే అనే డచ్ అద్దాల వ్యాపారి, 1608లో టెలిస్కోప్‌ను కనుగొన్నాడు. దాన్ని గెలీలియో ఖగోళ పరిశోధనకు అనువుగా మార్చాడు. అయినా ఓ కొత్త గ్రహాన్ని కనుగొనడానికి దాదాపు రెండు శతాబ్దాలు పట్టింది. విలియమ్ హర్షల్ అనే శాస్త్రవేత్త 1781లో యురేనస్ గ్రహాన్ని కనిపెట్టాడు. దాంతోపాటే కొన్నివేల ఖగోళ పదార్థాలనీ కనిపెట్టాడు హర్షల్. అప్పటిదాకా ఆరు గ్రహాల జాబితానే వల్లె వేస్తున్న పిల్లలు యురేనస్ పేరును బట్టీపట్టసాగారు.సౌర కుటుంబంలోకి కొత్తగా చేరిన ఈ యురేనస్‌ను గమనించేందుకు ఖగోళ శాస్త్రవేత్తలంతా తమ టెలిస్కోప్‌లను ఆ దిశగా ఎక్కుపెట్టారు. అయితే దాని భ్రమణాన్ని పరిశీలించినవారికి ఏదో తేడా కనిపించింది. దాని ఆవల ఉన్న మరో వస్తువేదో యురేనస్ గతిని ప్రభావితం చేస్తున్నట్టు అనిపించింది. ఆ లెక్కల ఆధారంగా యురేనస్ అవతల గమనించినప్పుడు నెప్ట్యూన్ బయటపడింది. గ్రహాల జాబితా పెరిగింది. నెప్ట్యూన్ తర్వాత కూడా మరో గ్రహం ఉంది అనే అనుమానానికి కూడా ఈ సిద్ధాంతమే కారణం. నెప్ట్యూన్ గతిని మరో గ్రహమేదో ప్రభావితం చేస్తున్నది అనుకున్నప్పుడు అది ప్లూటో ఏమో అనుకున్నారు. కానీ ప్లూటోకి అంత శక్తి లేదని తర్వాత అర్థమైపోవడంతో మరో గ్రహం కోసం అన్వేషిస్తున్నారు.వందేండ్ల క్రితమే లోవెల్ అనే శాస్త్రవేత్త నెప్ట్యూన్ ఆవలి గ్రహానికి, ప్లానెట్ %శ% అని పేరు పెట్టాడు. అమెరికాకు చెందిన ఈ లోవెల్ చిత్రమైన మనిషి. రచయిత, వ్యాపారవేత్త, గణిత శాస్త్రవేత్త అయిన లోవెల్ కుజగ్రహం మీద కనిపించే చారలను ఆనకట్టలుగా భావించాడు. ఆధునిక నాగరికతకు చెందినవారు అక్కడ ఉంటూ, ఆ ఆనకట్టలను నిర్మించారని నమ్మాడు. తన నమ్మకాన్ని ప్రచారం చేస్తూ ఏకంగా మూడు పుస్తకాలు రాశాడు. నెప్ట్యూన్ ఆవల ఓ మార్మిక గ్రహం ఉందనీ, దాని పేరు ప్లానెట్ ఎక్స్ అనీ చెప్పుకొచ్చాడు. లోవెల్ మాటల్ని ఎవరూ ఖాతరు చేయలేదు కానీ, ప్లానెట్ ఎక్స్ అన్న పేరు మాత్రం స్థిరపడిపోయింది.తర్వాత కాలంలో దీని గురించి విస్తృతమైన పరిశోధనలు చేసిన బ్రౌన్, బెటిజిన్ అనే శాస్త్రవేత్తలు ఈ గ్రహానికి పెర్ట్యుబర్, జార్జ్ లాంటి రకరకాల పేర్లు సూచించారు. నెప్ట్యూన్ ఆవల ఉన్న ఖగోళ వస్తువులన్నిటినీ కూడా ట్రాన్స్ నెప్ట్యూనియన్ ఆబ్జెక్ట్స్ పేరుతో పిలుస్తున్నారు. వాటిలో ఈ గ్రహమూ ఒకటి. ఖగోళంలో ఓ వస్తువు ఉనికిని స్పష్టంగా నిరూపించేంతవరకు దానికి పేరు పెట్టేందుకు అంతర్జాతీయ ఖగోళ సమాఖ్య ఒప్పుకోదు. కాబట్టి ఈ గ్రహానికి ఇంతవరకు ఏ పేరూ స్థిరపడలేదు. ప్రస్తుతానికి ప్లానెట్ 9 పేరుతో శాస్త్రవేత్తలు దీని గురించిన సమాచారాన్ని పంచుకుంటున్నారు.ప్లానెట్ 9 ఎలా ఆవిర్భవించిందిప్లానెట్ 9 ఎలా ఏర్పడింది అనే విషయం మీద అనేక సిద్ధాంతాలు ప్రచారంలో ఉన్నాయి.

**1 ఓ అంచనా ప్రకారం మొదట్లో ఈ గ్రహం గురుడు, శని లాంటి భారీ గ్రహాలకు దగ్గర్లో ఉండేది. వాటి గురుత్వాకర్షణ శక్తి వల్ల ఏ ఇతర గ్రహం కూడా, ఆ మార్గంలోకి రాకుండా ఉంటాయి. అలా ప్లానెట్ 9, క్రమంగా పెద్ద గ్రహాల నుంచి తప్పుకొని, దూరంగా వెళ్లిపోయిందని అంటారు.**

**2 మరో సిద్ధాంతం ప్రకారం ప్లానెట్ 9, ఇతర నక్షత్రానికి చెందిన గ్రహం. కానీ సూర్యుడి ఆకర్షణ వల్ల, మన సౌర కుటుంబంలోకి వచ్చి చేరింది.**

**3 వాయువులు, ధూళికణాల కలయికతో అక్కడికక్కడే ఈ గ్రహం ఏర్పడిందని మరో .**



4 సౌర కుటుంబం ఏర్పడే సమయంలో ఇతర గ్రహాల్లాగానే ఈ ప్లానెట్ 9 ఏర్పడిందనీ, అయితే ఓ గ్రహంగా రూపాంతరం చెందకుండానే అసంపూర్ణంగా మిగిలిపోయిందనీ ఇంకో మాట.వలయంలో కలవరంసౌర కుటుంబంలో గ్రహాలన్నీ ఏర్పడిపోయాక మిగిలిన శకలాలన్నీ ఒక వలయంలా ఏర్పడి తిరుగుతున్నాయి. వాటిని కనుగొన్న శాస్త్రవేత్త పేరుమీదుగా, దానికి కైపర్ బెల్ట్ అని పేరు పెట్టారు. వీటిలో కొన్ని రాతితో, కొన్ని లోహాలతో, మరికొన్ని గడ్డకట్టిన వాయువులతో ఉంటాయి. యురేనస్ గ్రహాన్నీ, అలాగే కైపర్ బెల్టులో ఉన్న సెడ్‌నా లాంటి పదార్థాలను ఒక భారీ గ్రహమేదో ప్రభావితం చేస్తున్నదని గ్రహించారు.ఓ 11 ఖగోళ పదార్థాలు ఒకే దిశలో, ఒకే వేగంతో కదులుతుండటం ఈ సిద్ధాంతానికి బలాన్నిచ్చింది. కాలిఫోర్నియాకు చెందిన మైక్ బ్రౌన్, కాన్‌స్టాంటిన్ బెటిజిన్ ఈ గ్రహపు పరిణామాన్ని కూడా అంచనా వేసే ప్రయత్నం చేశారు. మన భూమి కంటే ఈ గ్రహం 5-6 రెట్లు బరువుగా ఉంటుందని, 2-4 రెట్లు అధిక పరిమాణంతో ఉండవచ్చనీ తేల్చారు. అది మొదలు ఎంతోమంది శాస్త్రవేత్తలు ఈ గ్రహం గురించి మరిన్ని వివరాలను ఊహిస్తున్నారు. వీటి విషయంలో వేర్వేరు శాస్త్రవేత్తల లెక్కలు వేర్వేరుగా ఉన్నాయి కానీ ఊహ కోసం ఓసారి వాటిలో ముఖ్యమైనవాటిని చూద్దాం.ఈ గ్రహం, సూర్యుడి చుట్టూ తిరిగేందుకు పది నుంచి 20 వేల సంవత్సరాలు పడుతుందని ఓ అంచనా.భూమి నుంచి సూర్యుడికి మధ్య ఉన్న దూరాన్ని ఆస్ట్రనామికల్ యూనిట్‌గా పేర్కొంటారు. ఖగోళ దూరాలను ఈ %ూఖ% లెక్కతో పోలుస్తారు. మన భూమి నుంచి ఈ తొమ్మిదో గ్రహం 400-800 ల దూరంలో ఉందని అంటున్నారు.భూమి లాగానే ఈ తొమ్మిదో గ్రహం కూడా సూర్యుడి చుట్టూ దీర్ఘవృత్తాకారంలో తిరుగుతున్నది. రాతి చుట్టూ గడ్డకట్టుకున్న మంచుతో ఈ గ్రహం కప్పబడి ఉందని ఊహిస్తున్నారు.అతుకుల వెతుకులాటసాంకేతికత ఇంతలా అభివృద్ధి చెందిన సమయంలో ఓ పెద్ద గ్రహం మన కళ్లు కప్పి తిరగడం ఆశ్చర్యంగా ఉండవచ్చు. కానీ ఈ అనంత విశ్వంలో మన ఉనికి పిపీలికమే అని చెప్పేందుకు, ఈ గ్రహాన్ని కనిపెట్టలేకపోవడమే ఓ పెద్ద ఉదాహరణ. నెప్ట్యూన్‌కు సూర్యుడికి మధ్య ఎంత దూరం ఉందో నెప్ట్యూన్ నుంచి అంతకు 13-26 రెట్ల దూరంలో ఈ తొమ్మిదో గ్రహం ఉంది. అల్లంత దూరంలో ఉన్న గ్రహం నుంచి ప్రతిఫలించే కాంతి చాలా చాలా తక్కువగా ఉంటుంది. ప్లూటో కంటే 600 రెట్లు కాంతిహీనంగా ఈ గ్రహం ఉంటుందని అనుమానం. పైగా ఇది సూర్యుని చుట్టూ దీర్ఘవృత్తాకారంలో తిరుగుతుంది కాబట్టి, బాగా దూరంగా వెళ్లినప్పుడు దాన్ని కనిపెట్టడం కష్టం! అయినా పట్టు విడవకుండా వేర్వేరు మార్గాలలో ప్లానెట్ 9 ఉనికిని కనిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.సూపర్ కంప్యూటర్, ప్రత్యేక సాఫ్ట్‌వేర్ల ద్వారా ఇప్పటిదాకా అందుబాటులో ఉన్న ఖగోళ చిత్రాలన్నిటినీ పరిశీలిస్తూ%ొ% ప్లానెట్ 9 కక్ష్య అని ఊహించే ప్రాంతంలో ఏదైనా వస్తువు కనిపిస్తుందేమో చూస్తున్నారు.హవాయి ద్వీపంలో మౌనాకి అనే నిద్రాణ అగ్నిపర్వతం మీద సుబారు టెలిస్కోప్ ఉంది. ప్రపంచంలో అతి పెద్ద దూరదర్శినులలో ఇదీ ఒకటి. ఇక్కడినుంచి తరచూ ప్లానెట్ 9 ఉనికిని గుర్తించే ప్రయత్నం జరుగుతున్నది.చిలీలో వేరా రూబిన్ నక్షత్రశాల భూమి నుంచి కనిపించే ఆకాశం మొత్తాన్నీ దశలవారీగా చిత్రీకరించింది. ఆ డేటాను ఉపయోగించుకుని ప్లానెట్ 9 ఆనవాళ్లను గమనిస్తున్నారు.ఈ గ్రహం ప్రయాణిస్తున్నది అని ఊహిస్తున్న కక్ష్యలోని గ్రహశకలాలు, తోకచుక్కల్ని నిశితంగా గమనిస్తే%ొ% వాటి మీద కచ్చితంగా ప్లానెట్ 9 ప్రభావం కనిపిస్తుంది. శాస్త్రవేత్తలు అదే చేస్తున్నారుతక్కువ కాంతి ఉన్న ఖగోళ వస్తువులను కనుగొనేందుకు రేడియేషన్‌తో పనిచేసే టెలిస్కోపులను ఉపయోగిస్తారు. వెలుతురు లేకున్నా చల్లదనమో, వేడో ఉంటుంది కదా! ఇన్‌ఫ్రారెడ్ కిరణాల ద్వారా ఈ ఉష్ణోగ్రతలను పసిగట్టి, అక్కడ ఓ గ్రహమో, గ్రహశకలమో ఉన్నట్టు నిర్ధారించవచ్చు. ఈ సాంకేతికతతో పనిచేసే అధునాతన టెలిస్కోపులతో ప్లానెట్ నైన్ ఉనికిని గమనించే ప్రయత్నం జరుగుతున్నదిగ్రహరాజు సూర్యుడువేద వ్మాయంలో గ్రహగతుల గురించి విస్తారమైన విశ్లేషణలు కనిపిస్తాయి. ఖగోళ శాస్త్రం నక్షత్రంగా తేల్చిన సూర్యుణ్ని జ్యోతిశ్శాస్త్రం గ్రహంగా పేర్కొన్నది. సూర్యుడు, చంద్రుడు, కుజుడు, బుధుడు, గురువు, శుక్రుడు, శని ఏడు గ్రహాలతోపాటు రాహువు, కేతువును ఛాయా గ్రహాలుగా చెబుతున్నది. ఈ గ్రహాలన్నిటికీ రవిని రాజుగా నిర్ణయించింది. ఆయా గ్రహాలకు భావాలను నిర్దేశించింది. ద్వాదశ రాశుల్లో గ్రహ గమనాన్ని బట్టి.. ఫలితాలు నిర్దేశించింది. రవి కాంతి ఛత్రంలోకి వెళ్లిన గ్రహాలు తమ శక్తిని కోల్పోతాయని.. గ్రహరాజు ప్రభావం అలాంటిదని పలు జ్యోతిష గ్రంథాలు పేర్కొన్నాయి.ముందే కనుగొన్న భారతీయుడు?నెప్ట్యూన్ ఆవలి గ్రహం గురించి ఇంతలా చర్చ జరుగుతున్న సమయంలో వందేండ్ల క్రితం ఓ భారతీయ ఖగోళ శాస్త్రవేత్త ప్రతిపాదించిన సిద్ధాంతం తెర మీదకు వచ్చింది. 1911లోనే వెంకటేశ్ కేటకర్ అనే శాస్త్రవేత్త, నెప్ట్యూన్‌కి ఆవల మరో రెండు గ్రహాలు ఉన్నాయని చెప్పడమే కాకుండా వాటికి బ్రహ్మ, విష్ణు అని పేర్లు కూడా పెట్టాడు. ఫ్రెంచ్ ఖగోళ పత్రికలో ఈ సిద్ధాంతాన్ని ప్రచురించారు కూడా! ఈ వ్యాసం వెలుగులోకి వచ్చిన రెండు దశాబ్దాల తర్వాత ప్లూటో గ్రహాన్ని కనుగొన్నారు. ఆశ్చర్యం ఏమిటంటే సూర్యుడి నుంచి ప్లూటో వరకు ఉన్న దూరం, సూర్యుడి చుట్టూ అది తిరిగే సమయం వెంకటేశ్ సూచించిన లెక్కలకు చాలా దగ్గరగా ఉండటం. మరి రెండో గ్రహం గురించి వెంకటేశ్ అంచనా నిజమో కాదో తెలియాలంటే, దాని ఉనికి గురించి పూర్తి సమాచారం రావాల్సిందే. దురదృష్టం ఏమిటంటే ఈ శాస్త్రవేత్త గురించి ఇటు ప్రజలకు కానీ, అటు వైజ్ఞానిక లోకానికి కానీ తెలియకపోవడం.పాపం ప్లూటోనెప్ట్యూన్ గతిలో మార్పులకు కారణం ప్లూటోనే అని నిర్ధారించుకుంటే, మరో గ్రహం గురించిన ఆలోచన వచ్చేదే కాదు. కానీ ప్లూటోకి అంత శక్తి లేదని గ్రహించారు శాస్త్రవేత్తలు. ఓ గ్రహానికి ఉండాల్సిన- గుండ్రంగా ఉండటం, సూర్యుని చుట్టూ తిరగడం అనే లక్షణాలు ప్లూటోకి ఉన్నప్పటికీ%ొ% దాని దారిలో ఎలాంటి అడ్డంకులూ లేకుండా చేసుకునేంత శక్తి లేదు. ఓ గ్రహానికి ఉండాల్సిన ముఖ్యమైన లక్షణం ఇదే. ఒకవేళ ప్లూటోను కనుక గ్రహంగా గుర్తిస్తే%ొ% కైపర్ బెల్టులోని సెడ్‌నా, ఎరిల్ లాంటి ఇతర మరుగుజ్జు గ్రహాలను కూడా గుర్తించాల్సి ఉంటుంది!రోచ్ లిమిట్‌రెండు ఖగోళ వస్తువుల మధ్య కనీస దూరానికి సంబంధించిన పరిమితిని రోచ్ లిమిట్ సూచిస్తుంది. ఒక చిన్న ఖగోళ వస్తువు మరో పెద్ద వస్తువు గురుత్వాకర్షణకు లోను కావద్దొంటే%ొ% పెద్ద వస్తువు వ్యాసార్ధంతో పోలిస్తే చిన్న వస్తువు కనీసం రెండున్నర రెట్లు ఎక్కువ దూరంలో ఉండాలి. లేకుంటే చిన్న వస్తువు పెద్దదాని ఆకర్షణకు లోనవుతుంది. ఉదాహరణకు శని గ్రహం చుట్టూ ఉండే వలయాలు. శని గ్రహానికి చెందిన ఓ ఉపగ్రహం మధ్య దూరం శని గ్రహం వ్యాసంతో పోలిస్తే రెండున్నర రెట్ల కంటే తక్కువగా ఉండటంతో అది కాస్తా విచ్ఛిన్నమైపోయింది. ఆ భాగాలే శని గ్రహం చుట్టూ వలయాలుగా తిరుగుతున్నాయేమో అని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ సిద్ధాంతాన్ని పందొమ్మిదో శతాబ్దానికి చెందిన ఫ్రెంచి ఖగోళ శాస్త్రజ్ఞుడు ఎడ్వర్డ్ రోచ్ ప్రతిపాదించాడు. అయితే ఇది భూమి చుట్టూ తిరిగే చాలా చిన్న పరిమాణంలో ఉండే కృత్రిమ ఉపగ్రహాలకు వర్తించదు.ఉన్నట్టా లేనట్టా!ఖగోళాన్ని దుర్భిణి వేసి గాలిస్తున్నా ప్లానెట్ 9 కనిపించడం లేదు. నెప్ట్యూన్ దాటి వెళ్లిన వాయేజర్ 2, న్యూ హొరైజాన్స్ అనే వ్యోమనౌకలకు%ొ% అక్కడ ఓ భారీ గ్రహం ఉన్న ఆనవాళ్లు కనిపించలేదు. అలాగని దాని ఉనికిని కొట్టిపారేద్దామంటే%ొ% కైపర్ బెల్టులో ఉన్న వస్తువుల వింత ప్రవర్తనకు కారణం ఏమిటి? ఈ ప్రశ్నకు ప్లానెట్ 9 కాకుండా ఇతర కారణాలను అన్వేషించే పనిలో పడ్డారు శాస్త్రవేత్తలు.కైపర్ బెల్టులో లెక్కలేనన్ని మరుగుజ్జు గ్రహాలు, శకలాలు ఉన్నాయి. వాటిలో కొన్నిటి కక్ష్య ఒకేలా సాగడం యాదృచ్ఛికం కావచ్చు.వలయాకారంలో ఎన్నో వస్తువులు ప్రయాణిస్తున్నప్పుడు, వాటిలోని కొన్ని భాగాలు ఆ వలయంతోపాటు సాగుతాయి. అదేమీ అసాధారణం కాదు.కైపర్ బెల్టులో నెలకొన్న పరిస్థితులకు కారణం ప్లానెట్ 9 మాత్రమే కాకపోవచ్చు అంటారు కొందరు శాస్త్రవేత్తలు. ఇది ఫలానా చోట ఉంది, ఇంత వైశాల్యంతో ఉంది అని వేసే అంచనాలు నిజం కాకపోవచ్చు అన్నది వారి వాదన. దానికి కారణం మరో గ్రహం కావచ్చు. అది మరింత దగ్గరగానో, చాలా దూరంలోనో ఉండవచ్చు.కోజొాయ్ మెకానిజం అనే సిద్ధాంతం చెప్పేదేంటంటే%ొ% కొన్ని ఖగోళ వస్తువులు పరస్పర ఆకర్షణతో కలిసి తిరిగే అవకాశం ఉంది. దీనికి ప్లానెట్ 9 ప్రభావమే కారణం కానవసరం లేదు.ఈ కైపర్ బెల్టులోని వస్తువులను ఆకర్షిస్తున్న ప్లానెట్ 9 అసలు ఓ గ్రహమే కాకపోతే ఇంకేమిటి? అనే ప్రశ్న కూడా వస్తోంది. కృష్ణబిలాలు కూడా తమ చుట్టూ ఉన్న వాతావరణం మీద ఇలాంటి ప్రభావమే చూపిస్తాయి. కృష్ణబిలాలు కాంతిని సైతం మింగేస్తాయి కాబట్టి, వాటిని కనిపెట్టడం అంత తేలిక కాదు. ఎంత ప్రయత్నిస్తున్నా ప్లానెట్ 9 కనిపించకపోవడానికి కారణం ఇదేనేమో అని ఓ అనుమానం!ప్లానెట్ 10 కూడా ఉంటుందా!ప్లానెట్ 9 కైపర్ బెల్టులో భాగంగానో, దానికి సమీపంగానో ఉండవచ్చు. కానీ అక్కడితో సౌర కుటుంబం అంతమవదు. ఈ వలయానికి ఆవల మరో గ్రహం ఉందని కొందరు శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు. కైపర్ బెల్ట్ ఒక్కసారిగా అంతమైపోయి, తర్వాత అంతా నిర్మానుష్యంగా ఉండటానికి కారణం ఆ గ్రహమే అంటున్నారు.సౌర కుటుంబం చుట్టూ కైపర్ బెల్ట్ ఉంటే, మరింత దూరంలో ఊర్ట్ క్లౌడ్ అనే మరో వలయం ఉంటుంది. గడ్డకట్టిన వాయువులు, గ్రహశకలాలతో నిండి ఉండే ప్రదేశమిది. కొన్ని తోకచుక్కలు ఆవిర్భవించేది ఇక్కడే. ఇందులో టైకీ అనే ఓ భారీ గ్రహం ఉందని కొందరు శాస్త్రవేత్తలు ప్రతిపాదించారు. పేరుతో నాసా ఖగోళ శాస్త్రం పట్ల ఆసక్తి ఉన్నవారితో రకరకాల ప్రాజెక్టులు చేపడుతున్నది. నెప్ట్యూన్ ఆవల గ్రహాల ఉనికిని కనుక్కోవడమే దీని ఉద్దేశం. ఇందులో భాగంగా రకరకాల గ్రహాలఉనికి బయటపడుతున్నది కానీ వాటిలో చెప్పుకోదగ్గవి ఏవీ తోచడం లేదు.మొత్తానికి ప్లానెట్ 9 ఉందనే అనుమానం చాలా బలంగానే ఉంది. అందుకు అనుకూలంగా, ప్రతికూలంగా

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com